# చాప్టర్ 3

# పార్ట్ 2: బీమా పద్ధతులు

| చాప్టర్‌లోని అంశాలు | పాఠ్యప్రణాళిక నేర్చుకోవడంలో ఫలితాలు |
|---|---|
| **ఎఫ్. బీమా పథకాలను ఎలా కొనుగోలు చేస్తారు మరియు లిఖిస్తారు** | 3.9, 3.11, 3.15 |
| **జి. కీలక పత్రాలు** | 3.8, 3.12, 3.13, 3.14, 3.17 |
| **హెచ్. కీలక బీమా పదాలు** | 3.8, 3.15, 3.16 |
| **ఐ. ప్రీమియం చెల్లింపునకు సంబంధితమైన మరియు సరైన బీమా రక్షణ** | 3.10 |

## నేర్చుకోవడంలోని ఉద్దేశ్యాలు

ఈ చాప్టర్ నేర్చుకున్నాక, మీరు ఈ క్రింది విషయాలపై అవగాహన పొందగలరు:

- బీమాను ఎలా కొనుగోలు చేస్తారు మరియు పథకాలను ఎలా లిఖిస్తారు, వాటి లక్షణాలను వివరించగలడం
- బీమాలో ఉపయోగించే కీలక పత్రాలను విశ్లేషించి, వాటి ప్రాధాన్యతను గుర్తించగలగడం
- బీమాలో ఉపయోగించే కీలక పదాలను వివరించగలగడం
- సరైన బీమా రక్షణకు, ప్రీమియం చెల్లింపుకు గల సంబంధం వివరించగలగడ

**పరిచయం**

ఈ చాప్టర్‌లోని మొదటి భాగంలో మనం బీమా వెనక ఉన్న సిద్ధాంతాలను తెలుసుకున్నాం. ఈ రెండో భాగంలో మనం బీమాను ప్రత్యేకించి జీవిత బీమాను ఎలా కొనుగోలు చేస్తారో తెలుసుకుందాం. దీన్ని రెండు రకాలుగా చేద్దాం.

బీమా కలిగిన వారికి బాగా పరిచయమున్న కీలక పత్రాలను మనం ముందుగా పరిశీలించి, వాటి ప్రాధాన్యతను చర్చించుకుందాం. ఈ పత్రాలను బీమా కంపెనీ మరియు పాలసీదారుడు బీమా గడువులో ఇచ్చిపుచ్చుకుంటారు. ఆ తర్వాత, జీవిత బీమాలో ఉపయోగించే కీలక పదాల గురించి మనం తెలుసుకుందాం. ఎందుకంటే, మీరు మీ ఖాతాదారులకు ఈ పదాలను వివరించాల్సి రావచ్చు.

ఈ అంశాలన్నింటినీ సరిగ్గా క్రోడీకరించుకునేందుకు ముందుగా మనం అసలు జీవిత బీమాను ఎలా కొనుగోలు చేస్తారో మరో లిఖిస్తారో అనే విషయాన్ని తెలుసుకుందాం.

| కీలక పదాలు | | | |
|---|---|---|---|
| ఈ కింద పేర్కొన్న పదాలు మరియు విధానాలకు ఈ చాప్టర్‌లో వివరణలు ఉన్నాయి: | | | |
| పరిపూర్ణ అసైన్‌మెంట్ | రద్దు(కాన్సిలేషన్) | కాలం చెల్లుట(ల్యాప్స్) | ప్రీమియం రసీదులు |
| అసైనార్ | కూలింగ్ ఆఫ్ పీరియడ్ | నామినేషన్ | పాలసీపత్రం |
| అసైనీ | షరతులతో కూడిన అసైన్ మెంట్ | నోటీసులు | ప్రాస్పెక్టస్ |
| అసైన్‌మెంట్ | తొలగింపులు | చెల్లింపు విలువ | పునరుద్ధరణ |
| నియమింపబడిన వ్యక్తి(అపాయింటీ) | బీమా పదాల సవరణ పత్రాలు | ప్రతిపాదన పత్రం | ఉపసంహరణ విలువ |

**ఎఫ్ బీమా పథకాలను ఎలా కొనుగోలు చేస్తారు మరియు లిఖిస్తారు?**

ఒక వ్యక్తికి బీమా ఎందుకు అవసరమో, బీమా అంటే ఏమిటో, దాని వెనక గల సిద్ధాంతాలు ఏమిటి అనే విషయాలను మనం ఇంతకుముందు చాప్టర్లలోనే నిరూపించి చూపాం. అయితే బీమా పాలసీని ఒక వ్యక్తి ఎలా కొనుగోలు చేస్తాడు? మరియు అతను ఆ బీమా అందుబాటులో ఉందని ముందుగా తెలుసుకోగలగాలి.

**ఎఫ్1 ప్రాథమిక సమాచార మూలం**

బీమా కంపెనీలు తమ సేవలపై మీడియాలో ప్రకటనల ద్వారా అవగాహన పెంచి, వాటిపై ఉత్సుకత కలిగేలా చేస్తాయి. అయితే బీమా కంపెనీలు ఎటువంటి ప్రకటనలు, ఇవ్వవచ్చును మరియు ప్రాస్పెక్టస్‌లలో ఏ విషయములు వివరించవలెనో మొదలైన వాటి గురించి ఐఆర్‌డీఏ ఖచ్చితమైన మార్గదర్శకాలు జారీ చేసింది. వీటిని గురించి మనం తర్వాత (సెక్షన్ జి5సి) చూద్దాం. ఈ సమాచారం ఆధారంగా ఒక వ్యక్తి తనకు బీమా అవసరమని నిర్ధారణకు వచ్చి సదరు బీమా కంపెనీని లేదా ఆ కంపెనీ ఏజెంట్లను సంప్రదించే అవకాశం ఉంది. ప్రాస్పెక్టస్‌ల గురించి మనం సెక్షన్ జీ5సీలో మరింత వివరంగా చూద్దాం.

ఇందుకు ప్రత్యామ్నాయంగా, ఒక వ్యక్తిని జీవిత బీమా ఏజెంటు కలిసి తన కంపెనీ అందించే ఉత్పత్తుల మరియు సేవల గురించివివరించవచ్చు.

**ఎఫ్2 బీమా కొనే ఉద్దేశం**

ఒక వ్యక్తి తన అవసరాలకు తగినట్లుగా బీమాను కొనుగోలు చేయాలి. మార్కెట్‌లో చాలా రకాల బీమా సేవలు అందుబాటులో ఉన్నాయి. అయితే ఏవిధమైన బీమాను కొనుగోలు చేయాలనే దానిపై జాగ్రత్తగానిర్ణయం తీసుకోవాలి. ఒక వ్యక్తి తన అవసరాల ఆధారంగా పూర్తి జీవిత బీమా, ఎండోమెంట్ పాలసీ, మనీబ్యాక్ పాలసీ, పిల్లల పథకం లేదా రిటైర్‌మెంట్ పథకాన్ని ఎంపిక చేసుకోవాలి. ఈ సేవల గురించి మనం తర్వాతి చాప్టర్లలో వివరంగా తెలుసుకుందాం.

**ఎఫ్3 జీవిత బీమాను ఎలా లిఖిస్తారు**

అత్యధిక పాలసీలను ఒక్కరి జీవితంపైనే జారీ చేస్తారు. ఇందులో ఒకరికే బీమా ఉంటుంది. సాధారంగా, బీమా చేసే వ్యక్తి, బీమా పొందిన వ్యక్తి ఒకరే అయిఉంటారు. దీన్నే స్వీయ జీవిత పాలసీ అంటారు. పాలసీలను జంటగా కూడా తీసుకోవచ్చు. ఉదాహరణకు, భార్యాభర్తలు ఒకే పాలసీ తీసుకోవచ్చు. ఇందులో పాలసీదారులు మరియు బీమా పొందే వ్యక్తులుగా వారిరువురూ ఉంటారు. దీన్నే ఉమ్మడిజీవిత పాలసీ అంటారు.

**ఎఫ్4 ప్రతిపాదన పత్రం**

బీమా కంపెనీలు ప్రతిపాదనలు ఆహ్వానించేందుకు ప్రకటనలు మరియు ప్రాస్పెక్టస్‌లు మార్గాలుగా ఉంటాయి. బీమా కోరుకునే వ్యక్తిని ప్రపోజర్ అంటారు. అంటే వారంతట వారే జీవిత (లేదా మరే ఇతర) బీమా కోసం ప్రతిపాదన చేస్తారు. ప్రపోజర్ ప్రతిపాదన పత్రాన్ని నింపి దాన్ని బీమా కంపెనీకి సమర్పిస్తాడు. ప్రతిపాదన పత్రంలోని ఈ సమాచారాన్ని అండర్‌రైటర్స్ అంచనా వేసి ఆ ప్రతిపాదనను ఆమోదించాలా లేదా తిరస్కరించాలా లేదా కొన్ని మార్పులతో ఆమోదించాలా అనే విషయాన్ని నిర్ణయిస్తారు. ప్రతిపాదన పత్రం ఎలా ఉంటుంది, దాని ప్రాధాన్యత ఏమిటో మనం సెక్షన్ జి1లో చూద్దాం.

**ఎఫ్5 కొటేషన్లు**

కొటేషన్ అనగా...పాలసీపై ఎంత ప్రీమియం ఉంటుంది మరియు అందుకు ఏయే షరతులు వర్తిస్తాయో చెబుతుంది. ప్రపోజర్ తనకు ఎటువంటి పాలసీ కావాలో ఎంపిక చేసుకోవడమో లేదా ఇది తనకు సరిపోయేది కాదని నిర్ణయించుకునే సమయం వరకూ ఈ కొటేషన్ అందుబాటులో ఉంటుంది. ఒకవేళ కొటేషన్‌ను ప్రపోజర్ ఆమోదిస్తే, అందులోని షరతులు, సూచించిన ధరకు బీమా కంపెనీ కట్టుబడి ఉంటుంది. అయితే, కొటేషన్ కాలంలో ప్రపోజర్ పేర్కొన్న వాస్తవ వివరాల్లో ఏమైనా మారితే అప్పుడు బీమా కంపెనీ ఆ కొటేషన్‌కు కట్టుబడి ఉండనవసరం లేదు.

**ఎఫ్6 బీమా ఒడంబడిక**

బీమా కంపెనీ తొలి ప్రీమియం చెల్లింపు రసీదు (సెక్షన్ జీ3ఏ)లో ఇచ్చిన తేదీ నుంచి బీమా ఒడంబడిక మొదలవుతుంది. పాలసీ పత్రాన్ని మాత్రం తర్వాత పంపవచ్చు(సెక్షన్ జీ4). ఒకవేళ ఒక వ్యక్తి పాలసీ పత్రం జారీకి ముందు,, తొలి ప్రీమియం చెల్లింపు రశీదు అందుకున్న తర్వాత మరణిస్తే బీమా కంపెనీ నామినీకి బీమా సొమ్ము చెల్లించాల్సిందే.

**ఎఫ్7 పునరుద్ధరణలు**

జీవిత బీమా పాలసీలు దీర్ఘకాలిక పాలసీలు. ఇవి చాలా సంవత్సరాల వరకూ కొనసాగుతాయి. మరోవైపు ఆరోగ్య బీమా పాలసీలు మాత్రం ఏడాది కాలవ్యవధిని మాత్రమే కలిగి ఉంటాయి. ఈ బీమా ప్రయోజనాన్ని నిరంతరం పొందేందుకు పాలసీ కాలవ్యవధిని పొడిగించుకోవాల్సిందిగా ఏడాది చివర్లో పాలసీదారుడికి బీమా కంపెనీలు సూచిస్తాయి. అందుకోసం బీమా కంపెనీ పాలసీ పొడిగింపునకు పాలసీదారుడిని ఆహ్వానిస్తుంది. పునరుద్ధరణల గురించి మనం ఈ చాప్టర్‌లో మరింత వివరంగా తెలుసుకుందాం

**ఎఫ్8 స్థూలంగా**

బీమాను ఎలా కొనుగోలు చేస్తారో ఇప్పుడు మనం స్థూలంగా తెలుసుకున్నాం. ఈ సమాచారం ఆధారంగా బీమాకు అవసరమైన పత్రాలతోపాటు ఇతర సాంకేతిక పదాల గురించి తెలుసుకుందాం. వీటన్నింటినీ వాస్తవిక పరిస్థితులకు జోడించి అర్థం చేసుకునేందుకు నితీష్ శర్మ, అతని జీవిత బీమా ఏజెంట్ మిస్టర్ కుమార్ యొక్క ఉదాహరణకు గురించి తెలుసుకుందాం.

**ఉదాహరణ**

ఒక డిగ్రీ కాలేజీలో నితీష్ శర్మ లెక్చరర్‌గా అప్పుడే కొత్తగా నియమితులయ్యారు. ఆయన వయసు 28 సంవత్సరాలు.. సుమేధా అనే యువతిని పెళ్లి చేసుకున్నారు. ఆమె గృహిణి. ఒకరోజు నితీష్‌ను మిస్టర్ కుమార్ అనే జీవిత బీమా ఏజెంటు సంప్రదించాడు. వారి మధ్య చర్చ సందర్భంగా జీవిత బీమా అవసరాన్ని కుమార్ నితీష్‌కు వివరించాడు. నితీష్ కూడా జీవిత బీమా తీసుకోవాలనుకుంటున్నట్లు తెలియపర్చాడు. ఒక జీవిత బీమా కంపెనీ జారీ చేసిన ప్రాస్పెక్టస్‌ను చూసినట్లు చెప్పాడు. ఆ కంపెనీలో బీమా పథకాన్ని కొనుగోలు చేసేందుకు అంగీకరించాడు.

**జి కీలక పత్రాలు**

బీమాతో ముడిపడి ఎన్నో కీలక పత్రాలు ఉన్నాయి. ఇంతకుముందు సెక్షన్‌లో మనం ఇందుకు సంబంధించిన కొన్ని విషయాల గురించి తెలుసుకున్నాం. ఈ పత్రాలు పాలసీదారునికి, బీమా గురించిన సమాచారాన్ని అందిస్తాయి. బీమా కొనసాగుతోందన్న ఆధారాన్ని కూడా ఇస్తాయి. అలాగే క్లెయిమ్ చేసుకోవాల్సిన పరిస్థితిలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పత్రాలు ఏమిటో మనం ఈ సెక్షన్‌లో తెలుసుకుందాం.

**జీ1 ప్రతిపాదన పత్రం**

జీవిత బీమా వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకొని బీమా పాలసీ తీసుకునేందుకు నితీష్ ఒప్పుకోవడంతో మిస్టర్ కుమార్ ఆయనకు ముందుగా ప్రతిపాదన పత్రాన్ని అందిస్తాడు.

**ఉదాహరణ**

నితీష్ ఈ ప్రతిపాదన పత్రాన్ని చూడగానే అందులో తెలియజేయాల్సిన సమాచారాన్ని చూసి ఖంగుతిన్నాడు. జీవిత బీమాను కొనుగోలు చేసేందుకు తాను సిద్ధమైనప్పుడు ప్రతిపాదన పత్రాన్ని ఎందుకు నింపాలని ఆశ్చర్యపోయాడు. చదువుకున్న వ్యక్తిగా ఈ ప్రతిపాదన పత్రం గురించి తనకైతే అర్థమైందిగానీ ఒకవేళ తాను నిరక్షరాసుడిని అయివుంటే అప్పుడు కూడా బీమా పొందగలనా? అనే సందేహం వ్యక్తం చేశాడు.

ఈ ప్రశ్నలకు మిస్టర్ కుమార్ ఎలా సమాధానం ఇవ్వగలడో చూద్దాం.

ప్రతిపాదన పత్రం లేదా దరఖాస్తు పత్రం అనేది ప్రపోజర్ పూర్తి చేసి బీమా కంపెనీకి సమర్పించాల్సిన మొదటి పత్రం. ఈ ఉదాహరణ

లో నితీష్ ప్రపోజర్. ప్రపోజర్ తమ స్వీయ దస్తూరితో ప్రతిపాదన పత్రాన్ని నింపాలి. అయితే ఇందుకు కొన్ని మినహాయింపులు ఉన్నాయి. ఉదాహరణకు, ప్రపోజర్ నిరక్షరాస్యుడైనా లేదా ప్రతిపాదన పత్రంలో ఉపయోగించిన భాషను అర్థం చేసుకోలేక పోయినా స్వయంగా నింపనక్కర్లేదు. ప్రపోజర్ ఈ ప్రతిపాదన పత్రంలోని పూర్తి సమాచారాన్ని అర్థం చేసుకున్నాడా అనే దాని గురించి జాగ్రత్త తీసుకోవడం అవసరం. అలాగే బీమా పథకాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాడో లేదో తెలుసుకోవాలి.

బీమా కంపెనీలో పాలసీ తీసుకోదలచిన వ్యక్తిపై రిస్క్ అంచనా వేసేందుకు అండర్‌రైటర్‌కు ప్రతిపాదన పత్రమే కీలక మార్గం. అందువలన ప్రపోజర్ సమర్పించే సమాచారం నిజమైనది అయ్యేలా చూడటం ఎంత ముఖ్యమో మీరు చెప్పాలి. అత్యంత విశ్వసనీయత మరియు వాస్తవ సత్యాల ప్రాధాన్యత గురించి మనం చాప్టర్ 3లో పరిశీలించాం.

ప్రతిపాదన పత్రం ద్వారా బీమా కంపెనీ ఈ కింది సమాచారాన్ని సేకరిస్తుంది:

బీమా పొందే వ్యక్తి యొక్క సమాచారం

ఆ వ్యక్తి పేరు, వయసు, చిరునామా, వివాహ పరిస్థితి, బరువు, ఎత్తు, వైద్య చరిత్ర తదితర వివరాలు

ప్రపోజర్ సమాచారం: ఒకవేళ ప్రపోజర్ మరియు బీమా పొందే వ్యక్తి వేర్వేరు అయితే అప్పుడు ప్రపోజర్ పేరు, వయసు, వృత్తి మరియు బీమా పొందిన వ్యక్తితో గల సంబంధం (బీమా పొందే వ్యక్తిపై పాలసీ ఎందుకు తీసుకోదలచారో తెలుసుకునేందుకు) వంటి సమాచారాన్ని ప్రతిపాదన పత్రంలో పొందుపరచాలి

ఎటువంటి బీమా పథకం కోరుతున్నారో దాని వివరాలు

నామినేషన్ వివరాలు (సెక్షన్ హెచ్4ఏ చూడండి)

ఒకవేళ రైడర్స్ ను కూడా కోరి ఉంటే వాటి వివరాలు (మార్కెట్‌లో అందుబాటులో ఉండే వ్యక్తిగత సేవల గురించి తెలుసుకునేటప్పుడు రైడర్స్ అంటే ఏమిటో తెలుసుకుందాం)

ప్రపోజర్ గతంలో ఏమైనా బీమా పథకాలు తీసుకొని ఉంటే వాటి వివరాలు.

**జి1ఏ ప్రతిపాదన పత్రంలో డిక్లరేషన్**

ప్రతిపాదన పత్రం చివర్లో ప్రపోజర్ సంతకం చేయాల్సిన డిక్లరేషన్ ఉంటుంది. ఈ డిక్లరేషన్‌పై సంతకం చేయడం ద్వారా ప్రతిపాదన పత్రంలో తాను పేర్కొన్న సమాచారం నిజమైనదని మరియు ఇందులోని ప్రశ్నలకు జవాబు చేప్పే ముందు వాటిని పూర్తిగా అర్థం చేసుకున్నానని ప్రపోజర్ తెలిపినట్లు అవుతుంది.

డిక్లరేషన్‌పై సంతకం ఎంతో అవసరం. ఈ డిక్లరేషన్‌ను అంగీకరించడం ద్వారా ప్రపోజర్ ఈ క్రింది వాటిని గుర్తిస్తున్నారు:

ఒకవేళ ప్రతిపాదన పత్రంలోని సమాచారం నిజం కాదని తేలితే బీమా కంపెనీ ఆ ఒడంబడికను రద్దు చేసి ప్రీమియమును అట్టిపెట్టుకోవచ్చు

ఇందులోని ప్రశ్నలను అర్థం చేసుకున్నట్లు చెప్పడం ద్వారా తమకు తప్పుడు సమాచారం అందించారని చెప్పడం కుదరదు లేదా భవిష్యత్తులో ఏదైనా వివాదం తలెత్తినచో ఏ విధంగానూ తప్పుదోవ పట్టించడానికి వీలుకాదు.

నిరక్ష్యరాస్య ప్రపోజర్ల పరిస్థితి ఏమిటని నితీష్ అడిగిన ప్రశ్నకు బదులు ఏమిటి? వారు ప్రతిపాదన పత్రాన్ని ఎలా పూర్తి చేసి డిక్లరేషన్‌పై సంతకం చేస్తారు? ఒకవేళ ప్రపోజర్ నిరక్ష్యరాస్యుడైతే అప్పుడు అతని ఎడమ చేతి బొటనవేలి ముద్రను తీసుకోవడంతోపాటు ఈ దృశ్యాన్ని చూసినట్లు మూడో పార్టీ(వ్యక్తి)సంతకం చేయాలి. అలాగే ప్రపోజర్‌కు ఇందులోని ప్రశ్నలను వారొ యొక్క భాషలో పూర్తిగా వివరించినట్లు డిక్లేర్ చేయాలి. ప్రపోజర్‌ను సంప్రదించాక సరైన జవాబులు నమోదు చేసినట్లు పేర్కొనాలి. ఈ ఉదాహరణలో డిక్లరేషన్ ఇచ్చే వ్యక్తి చిరునామా కూడా తీసుకోవాల్సి ఉంటుంది.

కొన్నిసార్లు ప్రతిపాదన పత్రంలోని భాషకంటే ప్రపోజర్ భాష భిన్నమైనది కావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో, ప్రతిపాదన పత్రాన్ని ప్రపోజర్ పూర్తిచేయడంతోపాటు ఇందులోని ప్రశ్నలను పూర్తిగా అతనికి వివరించినట్లు మరియు అతనికి అవగతమయినట్లు అతని స్వంత భాషలో సంతకం చేయాలి.

ఈ ప్రతిపాదన పత్రం మరియు డిక్లరేషన్‌పై ప్రపోజర్ చేసే సంతకం బీమా కాంట్రాక్టుకు మూలాధారంగా ఉంటాయి. అందువల్ల చట్టపరంగా ఇవి ఎంతో కీలక పత్రాలుగా ఉంటాయి. అందుకే ప్రపోజర్ ప్రతిపాదన పత్రంలోని ప్రశ్నలను పూర్తిగా అర్థం చేసుకొని సరైన సమాధానం ఇవ్వడం ఎంతో ముఖ్యం.

**ఉదాహరణ**

రాకేష్ చావ్లా నిరక్ష్యరాస్యుడు. అతని వయసు 48సంవత్సరాలు. అతను కేవలం హిందీ భాషను మాట్లాడగలుగుతూ అర్థం చేసుకోగలడు. అతడు జీవిత బీమా పాలసీ తీసుకోవాలని నిర్ణయించుకొని బీమా ఏజెంట్‌ను సంప్రదించాడు. రాకేష్ చావ్లా పూర్తి చేయాల్సిన పత్రాన్ని ఏజెంట్ అతనికి అందించాడు. అయితే ప్రతిపాదన పత్రం ఇంగ్లీషులో ఉండటంతో చావ్లాకు అర్థం కాలేదు. ఈ సమస్యను అధిగమించేందుకు రాకేష్ చావ్లాకు స్నేహితుడైన నీలేష్ టండన్ అనే స్కూలు టీచర్ సాయం తీసుకోవాల్సిందిగా ఆ ఏజెంట్ సూచించాడు. నీలేష్‌కు హిందీ మరియు ఇంగ్లీషులో పూర్తి అవగాహన ఉంది.

రాకేష్‌కు బదులుగా ప్రతిపాదన పత్రాన్ని పూర్తి చేసేందుకు నీలేష్ టండన్ అంగీకరించాడు. హిందీలో అతనికి ఒక్కో ప్రశ్నను వివరించి వాటికి సమాధానాలను ఆ పత్రంలో నమోదు చేశాడు.

ప్రతిపాదన పత్రం పూర్తికాగానే ఇందులోని ప్రశ్నలన్నీ అర్థమయ్యాయని, అందుకు తగ్గ జవాబులు ఇచ్చానని రాకేష్ దీనిపై బొటనవేలి ముద్ర వేశాడు.

ఈ ప్రతిపాదన పత్రంలోని ప్రశ్నలను ప్రపోజర్‌కు వివరించానని, అతడు చెప్పిన జవాబులను వ్రాశానని నీలేష్ టండన్ డిక్లరేషన్‌పై సంతకం చేశాడు.

**జి2 వయసు ధ్రువీకరణ**

**ఉదాహరణ**

నితీష్ శర్మ ప్రతిపాదన పత్రాన్ని పూర్తిచేసి దాన్ని మిస్టర్ కుమార్‌కు అందజేశాడు. అయితే వయస్సును ధ్రువీకరించుకునేందుకు హైస్కూలు మార్కుల జాబితాను సమర్పించాల్సిందిగా కుమార్ కోరాడు. అయితే నితీష్ మాత్రం దాని కోసం వెతకవలసి ఉందని చెప్పాడు ` వయస్సు ధ్రువీకరణ కోసం నితీష్ సమర్పించేందుకు ఇంకేమైనా పత్రాలు ఉన్నాయా ` అయినా నితీష్ తన వయస్సును ఎందుకు నిర్ధారించుకోవాలి?

బీమా కంపెనీలు ప్రపోజర్ నుండి నష్ట భయాన్ని నిర్ణయించే కారకాల్లో వయస్సు కూడా ఒకటి. దీని ఆధారంగానే ప్రీమియం చెల్లింపును లెక్కగడతారు. అందువలన ప్రపోజర్ సరైన వయస్సును నిర్ధారించడం బీమా కంపెనీలకు ఎంతో ముఖ్యం.

సరైన వయస్సుధ్రువీకరణ పత్రాలుగా ఆమోదించే పత్రాలను ప్రామాణిక వయస్సు ధ్రువీకరణ పత్రాలు మరియు ప్రామాణికేతర వయస్సు ధ్రువీకరణ పత్రాలుగా విభజించవచ్చు. ప్రామాణిక వయస్సు ధ్రువీకరణ పత్రాలుగా పరిగణనలోకి తీసుకునే కొన్ని పత్రాలు ఏమనగా:

- స్కూలు లేదా కాలేజీ రికార్డుల నుండి సర్టిఫికెట్

- జనన, మరణాల రిజిస్ట్రార్ జారీ చేసిన పత్రం లేదా పుట్టిన సమయంలో మున్సిపల్ రికార్డుల్లో నమోదు చేసిన పట్టిక వివరాలు
- పాస్‌పోర్టు
- పర్మనెంట్ అకౌంట్ నెంబర్ (పాన్) కార్డు
- ఉద్యోగం ఇచ్చిన సంస్థ సర్వీసు రిజిస్టర్
- బాప్టిజం సర్టిఫికెట్
- కుటుంబ బైబిల్‌లో ఒకవేళ పుట్టిన తేదీ ఉంటే దాని నకలు
- రక్షణశాఖ జారీ చేసే భద్రతా సిబ్బంది గుర్తింపు కార్డు
- రోమన్ కేథలిక్ చర్చి జారీ చేసే వివాహ సర్టిఫికెట్.

కొన్ని ప్రామాణికేతర వయస్సు ధ్రువీవరణ పత్రాలను సరైన వయస్సు ధ్రువీకరణగా గుర్తించే పత్రాలు ఏమనగా:

- పుట్టిన సమయంలో తయారు చేసే జాతకం
- రేషన్‌కార్డు
- స్వీయ ప్రకటిత అఫిడవిట్, పెద్దల డిక్లరేషన్
- గ్రామ పంచాయతీ ఇచ్చే సర్టిఫికెట్.

పుట్టిన తేదీ ధ్రువీకరణతోపాటు పాలసీ తీసుకునే వ్యక్తి చిరునామా ధ్రువీకరణ పత్రం, ఫొటో, ప్రీమియంపై డిపాజిట్ సొమ్మును కూడా సమర్పించాలి. పాలసీ చేయదలచే వ్యక్తికి చెందిన ఆరు నెలల నుంచి ఏడాది వరకూ ఉండే బ్యాంకు స్టేట్‌మెంట్లను కూడా సమర్పించాల్సిందిగా బీమా కంపెనీ కోరే అవకావం ఉంది. నగదు లేదా చెక్కుతోపాటు క్రెడిట్ కార్డు, ప్రపోజర్ యొక్క బ్యాంకు ఖాతా నుంచి నేరుగా డెబిట్ చెల్లింపు లేదా ఆన్‌లైన్ చెల్లింపు మార్గాల ద్వారా, ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సిస్టమ్ (ఈసీఎస్) ద్వారా కూడా ప్రీమియం డిపాజిట్‌ను చెల్లించవచ్చు.

బీమా రంగంలో మనీలాండరింగ్‌ను నిరోధించేందుకు ఐఆర్‌డీఏ ఇటీవలి కాలంలో బీమా కంపెనీలకు యాంటీ మనీలాండరింగ్ మరియు(ఏఎంఎల్)/కాంబాటింగ్ ఫైనాన్సింగ్ ఆఫ్ టెర్రరిజం (సీఎఫ్‌టీ) మార్గదర్శకాలను కఠినతరం చేసింది. అందువల్ల 'మీ కస్టమర్‌ను తెలుసుకోండి' (కేవైసీ) అనే ప్రక్రియలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కేవైసీ ప్రక్రియలో భాగంగా తమ గుర్తింపును నిరూపించుకునేందుకు కస్టమర్ ఈ క్రింది వివరాలను సమర్పించాలి:

- వయస్సు ధ్రువీకరణ
- గుర్తింపు ధ్రువీకరణ
- చిరునామా ధ్రువీకరణ
- ఆదాయ ధ్రువీకరణ పత్రాలు (ఒకవేళ బీమా కంపెనీకి అవసరమైతే)

కస్టమర్ గుర్తింపును స్పష్టంగా తెలుసుకునేందుకు పైన చెప్పిన పత్రాలను తీసుకోవాలి. ఆ విధంగానే ప్రీమియం చెల్లింపు కాలానికి వారి ఆదాయ ధ్రువీకరణ కూడా తెలుసుకోవాలి. మనీలాండరింగ్ గురించిన మరిన్ని వివరాలు చాప్టర్ 12లో తెలుసుకుందాం.

**జి3 ప్రీమియం రసీదులు**

ఉదాహరణ

నితీష్ శర్మ తన వయసు, చిరునామా ధ్రువీకరణ మరియు ఫొటోను మిస్టర్ కుమార్‌కు సమర్పించాడు. అలాగే ప్రీమియం చెల్లింపునకు బీమా కంపెనీ పేరిట అతనికి ఒక చెక్కు కూడా ఇచ్చాడు. అయితే తన ఈ ప్రతిపాదనకు బీమా కంపెనీ నుండి అంగీకారం ఎలా, ఎప్పుడు తెలుస్తుందో కుమార్‌ను నితీష్ శర్మ అడిగాడు.

ఈ విషయాలను బీమా కంపెనీ 15 రోజుల్లోగా తెలియజేయాలని ఐఆర్‌డీఏ నిబంధనలు సూచిస్తున్నాయని నితీష్‌కు మిస్టర్ కుమార్ చెప్పాడు. అలాగే బీమా కంపెనీ తన అంగీకారాన్ని మొదటి ప్రీమియం రసీదు రూపంలో లేదా ఆ తర్వాత పాలసీ పత్రం రూపంలో తెలియజేస్తుందని వివరించాడు.

ఈ సెక్షన్‌లో మనం రెండు ప్రీమియం రసీదుల గురించి చర్చించుకుందాం ` మొదటి ప్రీమియం రశీదు మరియు పునరుద్ధరణ ప్రీమియం రశీదు. పాలసీ పత్రం గురించి మనం సెక్షన్ జీ4లో తెలుసుకుందాం.

**జీ3ఏ మొదటి ప్రీమియం రశీదు (ఎఫ్‌పీఆర్)**

నితీష్ ప్రశ్నలకు మిస్టర్ కుమార్ జవాబులను మనం ఇప్పుడే చూశాం. ప్రపోజర్ చేసిన ప్రతిపాదనను అంగీకరిస్తున్నట్లు బీమా కంపెనీ సమాచారం ఇవ్వడంతోపాటు అందుకు సంబంధించిన ప్రీమియంను అందుకున్నట్లు మొదటి ప్రీమియం రశీదు (ఎఫ్‌పీఆర్) జారీ చేయడం ద్వారా చెబుతుంది. బీమా ఒడంబడిక మొదలైందని నిరూపించే ఆధారం అదే అయినందున ఎఫ్‌పీఆర్ ఎంతో ముఖ్యమైనది. అలాగే ఒడంబడికకు ఆధారంగా నిలిచే పాలసీ పత్రాన్ని బీమా కంపెనీ కొన్ని రోజుల తర్వాత జారీ చేయవచ్చు.

మొదటి ప్రీమియం రశీదులో ఈ క్రింది సమాచారం ఉంటుంది:

- జీవిత బీమా పొందిన వ్యక్తి పేరు మరియు చిరునామా

- పాలసీ నెంబర్
- ప్రీమియం మొత్తం చెల్లింపు
- ప్రీమియం చెల్లింపు విధానం మరియు కాలవ్యవధి
- తదుపరి ప్రీమియం చెల్లింపు బాకీ తేదీ
- నష్టభయం ప్రారంభమైన తేదీ (అంటే బీమా కవర్ మొదలైన తేదీ)
- పాలసీ గడువు తీరే తేదీ
- చివరి ప్రీమియం చెల్లించాల్సిన తేదీ
- బీమా చేసిన మొత్తం.

**జీ3బీ పునరుద్ధరణ ప్రీమియం రశీదు (ఆర్‌పీఆర్)**

ఎఫ్‌పీఆర్ జారీ తర్వాత, ప్రపోజర్ నుండి అందుకునే తదుపరి ప్రీమియములకు బీమా కంపెనీ తదుపరి ప్రీమియం చెల్లింపు రశీదులు జారీ చేస్తుంది. ఈ రశీదులను పునరుద్ధరణ ప్రీమియం రశీదులు (ఆర్‌పీఆర్) అంటారు. ప్రీమియం చెల్లింపుపై ఏమైనా సమస్యలు తలెత్తితే ఆర్‌పీఆర్‌లు అందుకు ఆధారంగా ఉంటాయి. అందువల్ల అవి ఎంతో ముఖ్యమైనవి. పాలసీ పత్రం, ఎఫ్‌పీఆర్‌తోపాటు ఆర్‌పీఆర్‌లను కూడా భద్రమైన చోట ఉంచాలి. దీనివల్ల అవసరమైనప్పుడు వాటిని సమర్పించవచ్చు.

**గుర్తుంచుకోండి**

ప్రతిపాదనను అంగీకరించాలా లేక తిరస్కరించాలా అనే నిర్ణయాన్ని అండర్‌రైటర్ తీసుకుంటాడు. ఒకవేళ అండర్‌రైటర్ సవరించిన షరతులు మరియు నిబంధనలతో ప్రతిపాదనను అంగీకరిస్తే అప్పుడు ప్రపోజర్ కూడా ఆ సవరించిన నిబంధనలను అంగీకరించి అందుకు తగ్గ అదనపు ప్రీమియం చెల్లిస్తేనే (ఒకవేళ ఉంటే) ఎఫ్‌పీఆర్ జారీ అవుతుంది. ప్రతిపాదనపై నిర్ణయాన్ని బీమా కంపెనీలు 15 రోజుల్లోగా ప్రపోజర్‌కు తెలియజేయాలని ఐఆర్‌డీఏ నిబంధనలు సూచిస్తున్నాయి. మనం తదుపరి చాప్టర్‌లో అండర్‌రైటర్ పాత్ర గురించి తెలుసుకుంటాం.

**ప్రశ్న 3.3**

వయస్సు ధ్రువీకరణకు ఏయే పత్రాలను సరైనవిగా గుర్తిస్తారు?

**జి3సి 'ఫ్రీ లుక్-ఇన్ పీరియడ్' లేదా 'కూలింగ్ - ఆఫ్ పీరియడ్' అంటే ఏమిటి?**

ఉదాహరణ

నితీష్ శర్మ ప్రతిపాదన, ప్రీమియం మరియు ఆధారాలను మిస్టర్ కుమార్ బీమా కంపెనీకి పంపేలోగానితీష్ చివరి ప్రశ్న వేశాడు: 'బీమా పాలసీ తీసుకున్నాక నేను నా మనసు మార్చుకుంటే ఏమవుతుంది?'

ఎఫ్‌పీఆర్ జారీ చేయడంతోనే ఇరుపక్షాల మధ్య కాంట్రాక్టు కుదిరిందని, అది రెండు పార్టీలకు వర్తిస్తుందని అర్థం. అయితే, పాలసీలోని నియమ నిబంధనలతో వ్యతిరేకించి పాలసీదారుడు పాలసీ పత్రం అందుకున్న 15 రోజుల్లోగా కాంట్రాక్టును ఉపసంహరించుకునేందుకు ఐఆర్‌డీఏ నిబంధనలు అవకాశం కల్పిస్తున్నాయి. ఈ సమయాన్ని 'ఫ్రీ లుక్`ఇన్ పీరియడ్' లేదా 'కూలింగ్`ఆఫ్ పీరియడ్'గా వ్యవహరిస్తారు. ఒకవేళ ప్రపోజర్ కనుక కాంట్రాక్టును ఉపసంహరించుకుంటే అప్పుడు బీమా కంపెనీ వైద్య పరీక్షలు, స్టాంపు డ్యూటీ వంటి కొన్ని ఖర్చులను మినహాయించుకొని మిగిలిన ప్రీమియమును ప్రపోజర్‌కు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

ప్రీమియం చెల్లింపు మరియు సరైన బీమా గురించి మనం ఈ చాప్టర్ ముగిసేలోగా తెలుసుకుందాం.

ప్రశ్న 3.4

మొదటి ప్రీమియం రశీదు (ఎఫ్‌పీఆర్)లో ఎటువంటి సమాచారం పొందుపరుస్తారు?

**జి4 పాలసీ పత్రం**

నితీష్ శర్మ మొదటి ప్రీమియం రశీదు అందుకున్న కొన్ని రోజులకు పాలసీ పత్రం కాపీ అందుకుంటాడు. ఈ పత్రం ద్వారా నితీష్ ఏమి ఆశించవచ్చు? ఆ పత్రం ఎలా ఉంటుంది?

బీమాకు సంబంధించి పాలసీ పత్రం అత్యంత ముఖ్యమైన పత్రం. బీమా చేసిన వ్యక్తికి మరియు బీమా కంపెనీకి మధ్య కుదిరిన కాంట్రాక్టుకు ఇది సాక్ష్యం. (అది దానంతట అదే కాంట్రాక్టుగా కాదు.) పాలసీదారుడు పాలసీ పత్రాన్ని కోల్పోయినప్పుడు. ఈ కాంట్రాక్టుకు ఎటువంటి మార్పులు చేయకుండా బీమా కంపెనీ డూప్లికేట్ పాలసీని జారీ చేస్తుంది. అయితే ఈ పాలసీ పత్రంపై సంబంధిత అధికారులు సంతకం చేయడంతోపాటు భారతీయ స్టాంపుల చట్టం క్రింద స్టాంపు అంటించాలి.

ఒక ప్రామాణిక పాలసీలో ఈ కింది సెక్షన్‌లు ఉంటాయి:

| శీర్షిక | ప్రవేశిక |
|---|---|

| | |
|---|---|
| నిర్వహణ నిబంధన | ప్రొవిసొ |
| జాబితా(షెడ్యూలు) | అధీకృత సంతకం |
| నియమ నిబంధనలు/హక్కులు మరియు షరతులు | బీమా పదాల సవరణ పత్రాలు |

పాలసీ పత్రంలోని శీర్షికలో కంపెనీ పేరు, చిరునామా మరియు సంస్థ లోగో ఉంటుంది.

ప్రపోజర్ చేసే ప్రతిపాదన మరియు డిక్లరేషన్ సంతకం కాంట్రాక్టుకు మూలాధారంగా నిలుస్తాయని పాలసీ ప్రవేశిక సూచిస్తుంది.

నిర్వహణ నిబంధనలో ఇరు పార్టీల పరస్పర బాధ్యతల గురించిన వివరాలు ఉంటాయి:

- బీమా పొందిన వ్యక్తి చెల్లించాల్సిన ప్రీమియం
- బీమా చేసిన ఘటన జరిగితే పాలసీదారుని వయస్సు ధ్రువీకరణ జరిగిన తరువాత దాన్ని క్లెయిమ్ చేసే వ్యక్తికి బీమా కంపెనీ చెల్లింపు జరపాలి.

హామీ ఇచ్చిన సరెండర్ విలువ, నామినేషన్, అసైన్‌మెంట్ మరియు పాలసీ భద్రతపై రుణాల గురించి నిబంధనలను పాలసీ ప్రొవిసో చర్చిస్తుంది.

పాలసీలో ఉండాల్సిన అన్ని ముఖ్యమైన వివరాలను షెడ్యూల్ అందిస్తుంది, అవి:

- పాలసీ ప్రారంభ తేదీ
- పాలసీ గడువు తీరే తేదీ
- బీమా చేసిన మొత్తం (ఎప్పుడు మరియు ఎలా పాలసీ దాన్ని చెల్లిస్తుంది)
- చెల్లించాల్సిన ప్రీమియములు మరియు వాటి బకాయి తేదీలు
- నామినీ (ఒకవేళ ప్రతిపాదన పత్రంలో పేర్కొని ఉంటే)

- ఏవైనా ప్రత్యేక నిబంధనలు
- రైడర్స్ వివరాలు
- తొలగింపులు

అప్పులు చెల్లించే వరకూ రుణగ్రహీతల ఆస్తులను స్వాధీనం చేసుకునే హక్కులు.

పాలసీ పత్రంలో సందేహాలను తొలగించుకునేందుకు బీమాదారులు...పాలసీదారుడు పూర్తిచేసిన ప్రతిపాదన పత్రం కాపీ ప్రింట్‌ను కూడా జత చేస్తారు.

బీమాదారులు పాలసీ పత్రంపై సంతకం చేశారని సాక్షి సంతకం రూఢీ చేస్తుంది. బీమా కంపెనీకి చెందిన అధీకృత అధికారులు సాక్షి సంతకం చేయవచ్చు.

నియమ నిబంధనలు ఈ క్రిందివాటిని సూచిస్తాయి :

- ప్రీమియం చెల్లింపునకు అనుగ్రహదినములు
- ప్రీమియం చెల్లించకపోతే ఎదురయ్యే పరిణామాలు
- రుణాల లభ్యత.

పాలసీని ఎలా అందించాలి, దానిని ఎలా సరెండర్ చేయాలి లేదా చెల్లింపుగా ఎలా మార్చాలి (వీటి గురించి మనం సెక్షన్ హెచ్‌లో తెలుసుకుందాం) మరియు క్లెయిమ్‌ను ఎలా చేసుకోవాలి అనే విషయాలపై సమాచారం కూడా ఈ సెక్షన్‌లో ఉంటుంది. పాలసీలో ఒకవేళ మినహాయింపులు ఉంటే వాటి గురించి కూడా ఈ సెక్షన్‌లో సవివరంగా ఉంటుంది.

పాలసీలోని కొంత నష్ట భయాన్ని భరించడంలేదని చెప్పే ప్రకటనే మినహాయింపు. బీమా నుండి మినహాయించిన అంశం కారణంగా నష్టం సంభవిస్తే బీమా చేసిన వ్యక్తికి ఆ సొమ్మును బీమా కంపెనీ చెల్లించదు. అన్ని జీవిత బీమా పాలసీల్లో(ఇతర బీమా కంపెనీ జారీ చేసిన పాలసీలు అయినప్పటికీ) ఉండే సాధారణ విషయమే మినహాయింపు. బీమా పాలసీ తీసుకున్న ఏడాదిలోగా బీమా చేసిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడితే ఆ సొమ్మును బీమా కంపెనీ చెల్లించకపోవడమనేది ఈ మినహాయింపు కిందకు వచ్చే ఉదాహరణ. బీమా చేసే వ్యక్తికి ఉండే నష్ట భయం ఆధారంగా ఇతర మినహాయింపులను అండర్‌రైటర్ పాలసీలో ఉంచే అవకాశం ఉంది. ఉదాహరణకు, ట్రెక్కింగ్, వాటర్ రాఫ్టింగ్ లేదా ఇతర జలక్రీడల వంటి సాహసకృత్యాల వల్ల సంభవించే మరణాలను పాలసీ నుండి మినహాయించాలని అండర్‌రైటర్ నిర్ణయించే అవకాశం ఉంది. అండర్‌రైటర్ కొన్నిసార్లు సవరించిన షరతులపై పేలవ నష్టభయాన్ని ఎందుకు అంగీకరిస్తాడో మనం చాప్టర్ 4లో తెలుసుకుందాం.

జీవిత బీమా పాలసీలోని నియమ నిబంధనల్లో మార్పు చేసే ఉద్దేశంతో తెల్ల కాగితంపై ఎండార్స్ మెంట్స్ తీసుకొని వాటిని వాస్తవ పాలసీ పత్రానికి జత చేస్తారు. ఎండార్స్ మెంట్ ద్వారా జీవిత బీమా పాలసీని తేలికగా సవరించవచ్చు. పాలసీలో ఎండార్స్ మెంట్ ఒక భాగమై ఉంటుంది.

పాలసీ సమాచార ప్రకటన

ప్రతి పాలసీతో పాలసీ సమాచార ప్రకటన జారీ చేయడం ఐఆర్డీఏ అవసరాల్లో ఒకటి. ఈ పాలసీ సమాచార ప్రకటనలో ఈ కింద పేర్కొన్న అంశాలు ఉండాలి:

- ప్రీమియం చెల్లింపు విధానానికి అందుబాటులో ఉన్న మార్గం మరియు కాలవ్యవధి
- పాలసీకి సంబంధించిన సేవ లేదా ఎంక్వయిరీ కోసం ఏ వ్యక్తి లేదా ఆఫీసును సంప్రదించాలో చెప్పే వివరాలు
- పాలసీ పొందిన వ్యక్తి మరియు నామినీ చిరునామా మార్పు గురించి బీమా కంపెనీకి తెలియజేయాల్సిన ప్రాధాన్యత
- సమస్య లేదా ఫిర్యాదు చేయాల్సి వచ్చినప్పుడు ఏం చేయాలి
- బీమా అంబుడ్స్ మన్ ఉన్న చోటు గురించిన సమాచారం.

ఒకసారి ప్రతిపాదనను బీమా కంపెనీ ఆమోదించడంతోపాటు మొదటి ప్రీమియం రశీదు, పాలసీని ప్రపోజర్‌కు పంపిస్తే ప్రపోజర్ బీమా పరిధిలోకి వచ్చినట్లే. ఇక అప్పటి నుంచి మనం వారిని ప్రపోజర్స్ గా పిలవకూడదు ` వారు ఇప్పుడు పాలసీదారులు ` బీమా పాలసీలు తీసుకున్న ప్రజలు.

**జి5 ఎండార్స్ మెంట్స్, నోటీసులు మరియు వివరణ పత్రం(ప్రాస్పెక్టస్)**

ఉదాహరణ

మిస్టర్ కుమార్‌తో చర్చల్లో భాగంగా...కాంట్రాక్టులో ప్రీమియం చెల్లింపు విధానం మరియు కాలవ్యవధిపై ఏవైనా మార్పులు చేసుకునేందుకు బీమా కంపెనీ అంగీకరిస్తుందా అంటూ నితీష్ శర్మ అడిగాడు. ఒకవేళ అందుకు వీలైతే ఎలా అని ప్రశ్నించాడు.

అప్పుడు మిస్టర్ కుమార్ నితీష్‌కు ఎండార్స్ మెంట్స్ గురించి వివరించాడు. నోటీసులు, ప్రాస్పెక్టస్ వంటి ఇతర పత్రాల గురించి క్షుణ్ణంగా తెలిపాడు.

జి50 ఎండార్స్ మెంట్స్

పాలసీ కాలవ్యవధిలోగా వాస్తవ పాలసీలో మార్పుచేర్పులకు బీమా కంపెనీ అంగీకరిస్తుంది. ఎండార్స్ మెంట్ల సాయంతో బీమా మొత్తం, పాలసీ, ప్రీమియం చెల్లింపు పద్ధతి, చెల్లించే కాలవ్యవధి, నామినేషన్, అసైన్‌మెంట్ తదితర వాటిలో మార్పులు చేసుకోవచ్చు.

ఎండార్స్ మెంట్‌ను ఖాళీ కాగితంపై రాసుకొని దాన్ని పాలసీ పత్రానికి జత చేసుకోవచ్చు. ఇది పాలసీలో మార్పులను సూచిస్తుంది.

పాలసీదారుడు నామినీని మార్చాలనుకునే సందర్భాల్లో పాలసీ వెనక వైపు ఎండార్స్ మెంట్ చేయవచ్చు. అలాగే అసైన్‌మెంట్స్ ను కూడా పాలసీ వెనక వైపు చేయవచ్చు. (నామినేషన్ మరియు అసైన్‌మెంట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు చాప్టర్‌లోని సెక్షన్‌లు హెచ్4ఏ మరియు హెచ్4బిలో చర్చించాం).

**జి5బీ నోటీసులు**

పాలసీ వ్యవధిలో బీమా కంపెనీ పాలసీదారులకు నోటీసులు జారీ చేస్తుంది. అవి:

- ప్రీమియం చెల్లింపు బకాయిని పాలసీదారులకు గుర్తుచేసేందుకు నోటీసులు ఇవ్వచ్చు
- బోనస్ నోటీసులు
- ప్రీమియం డిఫాల్ట్ లు మరియు పాలసీ కాలం చెల్లడంపై నోటీసులు
- పాలసీ పునరుద్ధరణకు నోటీసులు
- సర్వైవల్ బెనిఫిట్/మెట్యూరిటీ బెనిఫిట్ వంటి బాకీపడిన ప్రయోజనంపై నోటీసులు
- యూనిట్ ఆధారిత పాలసీల వార్షిక ప్రకటన కోసం మొదలైనవి

ఈ నోటీసులన్నింటినీ కేవలం సమాచారం కోసం మరియు పాలసీదారుడికి ప్రీమియం బాకీ తేదీ, ప్రయోజనాల చెల్లింపులు, పాలసీ పరిస్థితి తదితర వివరాలను గుర్తుచేయడం కోసమే బీమా కంపెనీ జారీ చేసినట్లు గుర్తుంచుకోవాలి.

**జి5సి ప్రాస్పెక్టస్**

సెక్షన్ ఎఫ్1లో చూసినట్లుగా ప్రాస్పెక్టస్‌ను బీమా కంపెనీలు ప్రజల్లో తమ సేవలపై ఉత్సుకత కల్పించేందుకు మరియు సమాచారాన్ని అందించేందుకు ఉపయోగిస్తుంటాయి. 2002 అక్టోబర్‌లో సవరించిన ఐఆర్‌డీఏ (పాలసీదారుల ప్రయోజనాల పరిరక్షణ) నియంత్రణల ప్రకారం బీమా కంపెనీ జారీ చేసే ప్రాస్పెక్టస్ ప్రతి బీమా పథకంపై ప్రత్యేకంగా ఈ క్రింది అంశాలను పేర్కొనాలి:

- పాలసీలో అందే ప్రయోజనాల పరిధి
- పరిస్థితులు
- ఏమైనా వారంటీలు
- నియమ నిబంధనలు

- ఎంటైటిల్‌మెంట్స్
- మినహాయింపులు మరియు
- బోనస్‌లో పాల్గొనే హక్కు.

ఒకవేళ బోనస్‌లో పాల్గొనే హక్కు పాలసీ మొదలైన తర్వాత కొంతకాలం వాయిదా పడితే ఆ విషయాన్ని ప్రత్యేకంగా పేర్కొనాలి. హామీ ఇచ్చే ప్రయోజనాలు, హామీ ఇవ్వని ప్రయోజనాలు ఏమిటో స్పష్టమైన ప్రకటన ఉండాలి. హామీలేని ప్రయోజనాలు గతంలో ఉన్నట్లుగా భవిష్యత్తులో ఉండకపోవచ్చని, మారే అవకాశం ఉందని ప్రాస్పెక్టస్‌లో స్పష్టంగా తెలియజేయాలి.

**జి6 క్లెయిమ్ చేసే సమయంలో అవసరమైన పత్రాలు**

బీమా నష్టం సంభవించినప్పుడు క్లెయిమ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడితే క్లెయిమెంట్ నుండి చాలా పత్రాలను బీమా కంపెనీ తీసుకోవాల్సి ఉంటుంది. ఉదాహరణకు, జీవిత బీమాకైతే మరణం సంభవించిందని నిరూపించే డెత్ సర్టిఫికెట్‌ను బీమా కంపెనీ కోరుతుంది. క్లెయిమ్ సమయంలో అవసరమయ్యే పత్రాల గురించి మనం చాప్టర్ 11లో, క్లెయిమ్‌ల అంశం చర్చించేటప్పుడు తెలుసుకుందాం.

చేయాల్సిన పని

ఏదైనా బీమా కంపెనీ నుండి ప్రతిపాదన పత్రం తీసుకోండి. పత్రాన్ని విశ్లేషించి అందులో కోరిన సమాచారంపై ఒక జాబితాను తయారు చేయండి.

బీమాపై కూడిన కీలక పత్రాల్లో ప్రత్యేక అర్థం ఉండే ఎన్నో పదాలు ఉంటాయి. బీమా పాలసీ ఎలా పనిచేస్తుందో తెలుసుకోవాలంటే ఈ పదాలు ఏమిటో తెలుసుకోవాల్సిన అర్థముంది. అందువల్ల మనం ఈ కీలక పదాల గురించి వచ్చే సెక్షన్‌లో చర్చిద్దాం.

హెచ్ కీలక బీమా పదాలు

గత సెక్షన్‌లో మనం కొన్ని ప్రత్యేక బీమా పదాలను ఉపయోగించాం. ఈ సెక్షన్‌లో వాటితోపాటు ఇతర పదాలను వివరిద్దాం. కీలక పదాలను మరింత బాగా అర్థం చేసుకునేందుకు విభాగాల వారిగా విభజిద్దాం. ఆ విభాగాలు ఏమిటంటే:

పాలసీ కొనసాగింపునకు సంబంధించిన పదాలు: ఉదాహరణకు కాలం చెల్లు, చెల్లింపు విలువ మరియు సరెండర్ విలువ. పునరుద్ధరణ గురించి మనం ఈ సందర్భంగా పరిశీలిద్దాం.

పాలసీ సొమ్ము తీసుకునే వారికి సంబంధించిన పదాలు: నామినేషన్ మరియు అసైన్‌మెంట్

పాలసీపై రుణం తీసుకోవడానికి సంబంధించిన పదాలు: రుణం మరియు ముందస్తు మూసివేత.

**హెచ్1 కాలం చెల్లు, చెల్లింపు విలువ మరియు సరెండర్ విలువ**

బీమా చేసిన వ్యక్తి ప్రీమియం చెల్లింపులు చేయలేకపోతే ఏం జరుగుతుందో ఈ మూడు పదాలు వివరిస్తాయి. ఏదైనా పాలసీ నిర్వహణలో అవి ఎలా పనిచేస్తాయో పాలసీ నియమ నిబంధనల్లో వివరణ ఉంటుంది.


ఉదాహరణ

బీమా కంపెనీ నుండి నితీష్ శర్మ మొదటి ప్రీమియం చెల్లింపు రశీదు అందుకోగానే అతని ప్రతిపాదనను ఆమోదించినట్లు హామీ లభించింది. ఈ పెట్టుబడి గురించి అతను తన భార్యకు చెబుతాడు. నితీష్ నిర్ణయంపై సుమేధాకు అనుమానం కలిగి భవిష్యత్తులో ప్రీమియం చెల్లించలేని పరిస్థితి ఏర్పడితే ఏం జరుగుతుందని ప్రశ్నిస్తుంది. అతను పెట్టుబడి పెట్టిన సొమ్ము వెనక్కి తిరిగి వస్తుందా?

ఆమెకు ఎలా సమాధానం చెప్పాలో నితీష్ వద్ద సమాధానం లేదు. దీంతో అతను మళ్లీ మిస్టర్ కుమార్‌ను సంప్రదించి ఈ ప్రశ్నను లేవనెత్తాడు. మిస్టర్ కుమార్ అప్పుడు ఈ అంశాన్ని వివరిస్తూ ఒకవేళ నితీష్ కనుక ప్రీమియం చెల్లించకపోతే పాలసీకి కాలంచెల్లుతుందని చెబుతాడు. ఒకవేళ ఇదే జరిగితే నితీష్ తన పాలసీని పెయిడ్ అప్‌గా చేయాలని బీమా కంపెనీ కోరవచ్చు. అలాగే పాలసీని ఉపసంహరించడం ద్వారా నితీష్ తనకుతానుగా పాలసీని రద్దు చేసుకోవచ్చని మిస్టర్ కుమార్ చెబుతాడు. ఈ పరిస్థితిలలో బీమా కంపెనీ నియమ నిబంధనలకు లోబడి ఉపసంహరణ విలువ చెల్లిస్తుంది.

మిస్టర్ కుమార్ చెబుతున్న పదాలు (కాలంచెల్లు, పెయిడ్ అప్ ఉపసంహరణ విలువ) నితీష్ శర్మను గందరగోళ పరిచాయి. దీంతో వీటి గురించి మరింత వివరంగా చెప్పాలని మిస్టర్ కుమార్‌ను కోరాడు.. అప్పుడు మిస్టర్ కుమార్ పాలసీకి సంబంధించిన పదాలను చెప్పడం మొదలుపెట్టాడు.

ప్రీమియం చెల్లింపులు చేయలేకపోతే పాలసీదారుడికి మూడు రకాల మార్గాలున్నాయి. అవి:



**హెచ్1ఏ కాలంచెల్లుట**

బీమా కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా పాలసీదారుడు క్రమం తప్పకుండా ప్రీమియములు చెల్లించాలి. ప్రీమియములు చెల్లించేందుకు బాకీ తేదీ తర్వాత నుంచి కొన్ని రోజులను అనుగ్రహ దినాలుగా బీమా కంపెనీలు అనుమతిస్తాయి. ఒకవేళ అనుగ్రహ దినాల్లో కూడా ప్రీమియం చెల్లించకపోతే దాన్ని డిఫాల్ట్ గా పరిగణిస్తారు.

ప్రీమియం చెల్లింపు డిఫాల్ట్ అయితే కాంట్రాక్టును రద్దు చేసుకునే హక్కు బీమా కంపెనీకి ఉంటుంది. దీన్నే ల్యాప్స్(కాలం చెల్లడం)గా పిలుస్తారు. పాలసీ కాలంచెల్లిన తర్వాత ఎటువంటి క్లెయిమ్‌లు చేయడానికి వీల్లేదు. పాలసీపై చెల్లించిన అన్ని ప్రీమియాలు జప్తు అవుతాయి.

గుర్తుంచుకోండి

అనుగ్రహ దినములు సాధారణంగా నెల రోజులు ఉంటాయి. అదే వార్షిక, అరు నెలలు, త్రైమాసిక ప్రీమియం చెల్లింపులకైతే 30 రోజులకు తక్కువ కాకుండా ఉంటాయి కొన్ని బీమా కంపెనీలు నెలసరి ప్రీమియం చెల్లింపులపై కూడా 30 రోజుల అనుగ్రహ దినములకు అనుమతిస్తున్నాయి.

ఆచరణలో చూస్తే, పాలసీ కాలం చెల్లాక బీమా కంపెనీ అన్ని ప్రీమియములను తన వద్దే అట్టిపెట్టుకునేందుకు బీమా చట్టం ఒప్పుకోదు. ఎందుకంటే, ప్రతి పాలసీపై క్రింద  రెండు కారణాల మూలంగా రిజర్వ్ ఉంటుంది:


తొలినాళ్లలో ప్రీమియములు సహేతుకంగా ఉంటాయి(లెవెల్ ప్రీమియములు) అయితే ఆ ప్రీమియములు ఆ వయస్సుకు వాస్తవంగా చెల్లించవలసిన ప్రీమియం కంటే కొంచెం ఎక్కువగా ఉంటాయి.

ప్రీమియంలో ఉండే పొదుపు అంశం.

ఈ రిజర్వును జప్తు చేసుకోవాల్సి వస్తే అది పాలసీదారుడికి మంచిది కాదు. ప్రీమియం డిఫాల్ట్ అయిన పక్షంలో వివిధ పాలసీ నిబంధనలు పాలసీదారులకు రక్షణ కల్పిస్తాయి. వీటిని జప్తు చేయడం కుదరని నిబంధనలు అంటారు. తగినన్ని ప్రీమియములు ఉంటే ఆ పాలసీని పెయిడ్ అప్‌గా మార్చవచ్చు. అయితే ఇందులో పొదుపు అంశం ముడిపడి ఉంది. పాలసీదారుడు ఈ పొదుపు సొమ్మును కోరుతున్నా, కాంట్రాక్టు స్వభావరీత్యా ఇవి ముందుగా చెల్లించిన ప్రీమియములు సంఖ్య ఆధారంగా వాటంతటవే పెయిడ్ అప్‌గా మారతాయి.

**హెచ్1బీ చెల్లింపు విలువ**

పాలసీదారుడు ఒకవేళ విలువ కలిగిన పాలసీపై (ఉదాహరణకు ఎండోమెంట్, పొదుపు పథకం) ప్రీమియం చెల్లించలేక దానికి కాలంచెల్లితే అప్పుడు బీమా కంపెనీ పూర్తి సొమ్ము చెల్లించాల్సిన అవసరంలేదు. అయితే చెల్లింపు పాలసీలో బీమా మొత్తాన్ని ముందుగా చెల్లించిన ప్రీమియములు మొత్తం ఆధారంగా తగ్గిస్తారు. ఈ విలువను లెక్కించేందుకు ఉన్న సూత్రం:




ప్రీమియములు చెల్లించిన సంఖ్యను మొత్తం చెల్లించాల్సిన ప్రీమియములతో భాగించాలి. ఆ జవాబును బీమా మొత్తంతో గుణించి దానికి ఒకవేళ బోనస్ ఉంటే అది కూడా కలపాలి.. అప్పుడు వచ్చే విలువను చెల్లింపు విలువ అంటారు.

కనీస మొత్తం ఉంటే దానిపై చెల్లింపు విలువను ఇస్తామని బీమా కంపెనీలు చెబుతుంటాయి. కనీస మొత్తంకన్నా చెల్లింపు విలువ తక్కువగా ఉంటే ఈ జప్తు చేయడం కుదరని ప్రయోజనం వర్తించక, పాలసీకి కాలం చెల్లుతుంది. అయితే పాలసీదారుడు ఉపసంహరణ విలువను (దీని గురించి మనం సెక్షన్ హెచ్1సీలో చర్చించుకుందాం) అందుకోవచ్చు.

సాధారణంగా బీమా కంపెనీలు పాలసీదారుడికి సాధారణ పాలసీని చెల్లింపు పాలసీగా మార్చుకునే హక్కు కల్పిస్తాయి. అయితే ఇందుకు పాలసీదారుడు అప్పటికి కనీసం మూడేళ్లపాటు ప్రీమియములు చెల్లించి ఉండాలి. ఈ గడువు తర్వాత పాలసీదారుడు మిగిలిన ప్రీమియములు చెల్లించలేకపోతే చెల్లింపు ఐచ్ఛికం కింద ఈ పాలసీ రద్దుకాదు. అందుకు బదులుగా చెల్లించిన ప్రీమియముల సంఖ్య ఆధారంగా బీమా మొత్తం తగ్గుతుంది. ఒకవేళ బీమా మొత్తంపై ఇతర ప్రయోజనాలు చెల్లించాల్సి వస్తే, అవి తగ్గించిన బీమా మొత్తానికి పరిమితమవుతాయి. దీన్ని చెల్లింపు విలువ అంటాం.

లాభంతో కూడిన పాలసీ చెల్లింపు పాలసీగా మారితే బోనస్‌ల సంగతి ఏమిటి?

లాభంతో కూడిన పాలసీ చెల్లింపు విలువను లెక్కించేటప్పుడు అప్పటి వరకు ప్రకటించిన బోనస్‌లో ఎటువంటి మార్పు ఉండదు. కేవలం చెల్లించిన ప్రీమియములు ఆధారంగా బీమా మొత్తం తగ్గుతుంది. చెల్లింపు విలువను లెక్కించేందుకు ఈ తగ్గించిన బీమా మొత్తానికి చెల్లించాల్సిన బోనస్‌ను కలుపుతారు. అయితే చెల్లింపు పాలసీలో తదుపరి బోనస్‌లు అందుకోవడం కుదరదు.

ఉదాహరణ

రాకేష్‌సింగ్‌కు బీమా పాలసీ ఉంది. పాలసీ వివరాలు ఇవి:

పాలసీ వ్యవధి 20 ఏళ్లు

పాలసీ ప్రారంభ తేదీ 4 జూన్ 2001

బీమా చేసిన మొత్తం రూ. 5,00,000

ప్రీమియం చెల్లింపు విధానం వార్షిక

చివరి ప్రీమియం చెల్లింపు తేదీ 4 జూన్ 2008

చెల్లించిన ప్రీమియములు సంఖ్య 8

మొత్తం బాకీ ఉన్న ప్రీమియములు 20

బోనస్ సొమ్ము రూ. 50,000

పైన చూసిన వివరాల్లో రాకేష్‌సింగ్ ఎనిమిదో ఏడాది తర్వాత ప్రీమియం చెల్లింపులు ఆపేశాడు. అందువల్ల పాలసీ పూర్తిగా రద్దు కాదు. అందుకు బదులుగా బీమా మొత్తాన్ని చెల్లించిన ప్రీమియముల ఆధారంగా తగ్గిస్తారు.

చెల్లింపు విలువ (చెల్లించిన ప్రీమియములు సంఖ్య/మొత్తం చెల్లించాల్సిన ప్రీమియములు)x బీమా మొత్తం + బోనస్

= (8/20)x రూ. 5,00,000+ రూ.50,000

= రూ. 2,00,000 + రూ. 50,000

= రూ. 2,50,000

పాలసీ చెల్లింపు విలువ రూ. 2,50,000 అన్న మాట.

**హెచ్1సి ఉపసంహరణ విలువ**

మనం ఇంతకుముందు చెప్పుకున్నట్లుగా పాలసీదారుడు ఒకవేళ భవిష్యత్తు ప్రీమియములు చెల్లించే పరిస్థితిలో లేకపోతే పాలసీ మెచ్యూరిటి క్లెయిమ్ లేదా గడువు పూర్తయ్యేలోగా దాన్ని ఉపసంహరించుకోవచ్చు. ఇందుకు ప్రతిఫలంగా ఉపసంహరణ విలువ పొందవచ్చు. అయితే ఈ పాలసీకి తప్పనిసరిగా ఎంతో కొంత విలువ ఉండాలి. ఉదాహరణకు, ఎండోమెంట్ బీమా పథకం వంటిది. పాలసీ ఉపసంహరణ అనేది కాంట్రాక్టును స్వచ్ఛందంగా రద్దు చేసుకోవడం అన్న మాట. ఒక పాలసీని రద్దు చేసుకోవాలంటే మూడు నుంచి ఏడు సంవత్సరాల వరకు నిరీక్షించాక ఉపసంహరించుకోవచ్చు. ఉపసంహరణ విలువ లేదా నగదు విలువ అనేది పాలసీ ఉపసంహరణ తర్వాత బీమా కంపెనీ చెల్లించాల్సిన మొత్తం. ఉపసంహరణ విలువ సాధారణంగా ప్రీమియములు చెల్లింపు శాతం లేదా చెల్లింపు విలువ శాతం ఆధారంగా ఉంటుంది.

చెల్లించిన ప్రీమియముల సంఖ్య ఆధారంగా ఉపసంహరణ విలువను లెక్కిస్తారు. అందువల్ల: పాలసీలోజరిగిన కాలవ్యవధి తక్కువగా ఉంటే ఉపసంహరణ విలువ కూడా తక్కువగా ఉంటుంది.

25 సంవత్సరాల కాలవ్యవధిగల పాలసీని ఐదేళ్ల తర్వాత ఉపసంహరిస్తే పదేళ్ల తర్వాత ఉపసంహరించినప్పుడు అందే విలువకన్నా తక్కువ మొత్తం అందుతుంది. ముందుగా చెల్లించిన ప్రీమియాలపై ఉపసంహరణ విలువ ఆధారపడినందున పదేళ్ల తర్వాత ఉపసంహరించే పాలసీలపై అధిక ఉపసంహరణ విలువ లభిస్తుంది.


స్వల్పకాలిక పాలసీ, దీర్ఘకాలిక పాలసీని ఒకే సమయంలో ఉపసంహరిస్తే స్వల్పకాలిక పాలసీకన్నా దీర్ఘకాలిక పాలసీలో ఉపసంహరణ విలువ తక్కువగా ఉంటుంది.

ఏ మరియు బీ అనే పాలసీలను పరిశీలించండి. పాలసీ 'ఏ' కాలవ్యవధి 15 ఏళ్లు. పాలసీ 'బి' కాలవ్యవధి 20 ఏళ్లు. ఒకే రకమైన ప్రీమియములు చెల్లించే ఈ రెండు పాలసీలను పదేళ్ల తర్వాత ఉపసంహరించారు. అప్పుడు బీ పాలసీకన్నా ఏ పాలసీకి ఉపసంహరణ విలువ ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే పాలసీ ఏ లోని ప్రీమియములు మూడొంతులు పూర్తి కావడమే అందుకు కారణం. అదే బీ పాలసీలో అయితే అప్పటికి కేవలం సగం ప్రీమియములు మాత్రమే పూర్తయ్యాయి.

**Page no 16 completed**

**Page no 17 starting**

పాలసీ ప్రారంభ తేదీ నుంచి దాని ఉపసంహరణ తేదీ వరకూ ఉండే తేడాను పాలసీలో జరిగిన కాలవ్యవధిగా పరిగణిస్తారు. అంటే




ఉదాహరణకు, ఒకవేళ పాలసీ లో జరిగిన ఉపసంహరణ తేదీ 2011 ఫిబ్రవరి 14గా ఉండి పాలసీ ప్రారంభ తేదీ 2001 జనవరి 7గా ఉంటే అప్పుడు పాలసీ కాలవ్యవధి పదేళ్లు అన్నమాట (పది సంవత్సరాల ఒక నెల ఏడు రోజులు)

అప్పుడు పాలసీదారుడు కేవలం ఐదు సంవత్సరాల ప్రీమియం మాత్రమే చెల్లించి ఉంటాడు. కానీ ఉపసంహరణ కారణాన్ని ఐదేళ్లకు కాకుండా పదేళ్లకు తీసుకోవాల్సి ఉంటుంది.

బీమా కంపెనీలు తమ ప్రాస్పెక్టస్ లేదా పాలసీ పత్రంలో కనీస ఉపసంహరణ విలువ హామీని తెలియజేయాలని బీమా చట్టం చెబుతోంది. అయితే బీమా కంపెనీలు చెల్లించే వాస్తవ ఉపసంహరణ విలువ హామీ ఉపసంహరణ విలువకన్నా అధికంగా ఉంటుంది.

**హెచ్2 పునరుద్ధరణ**

ఉదాహరణ


బీమా పాలసీని రద్దు చేసుకోవద్దని నితీష్ శర్మకు మిస్టర్ కుమార్ సూచిస్తాడు. ఇందుకు రెండు కారణాలు ఉన్నాయి. బీమా రక్షణ రద్దయితే నితీష్ ఊహించని పరిణామాలకు లోనయ్యే ప్రమాదం ఉంది. అలాగే ఒకవేళ వయసు పెరిగాక నితీష్ మరో బీమా పాలసీ తీసుకుంటే అతను అధిక ప్రీమియం చెల్లించాల్సి వస్తుంది.

ఒకవేళ నితీష్ కుమార్ ప్రీమియములు చెల్లించలేక పాలసీకి కాలం చెల్లితే అప్పుడు కూడా పాలసీని పునరుద్ధరించుకునేందుకు బీమా కంపెనీ అవకాశం ఇస్తుందని మిస్టర్ కుమార్ అతనికి చెప్పాడు. అయితే అప్పుడు ఆ పునరుద్ధరించిన పాలసీని యథాతథంగా లేదా కొన్ని సవరణలతో అదే కాలానికి బీమా కంపెనీ జారీ చేయవచ్చు.

ఒక పాలసీ కాలం చెల్లితే అది అటు బీమాదారుడికి, బీమా కంపెనీకి ఎటువంటి ప్రయోజనం చేకూర్చదు. దీనివలన పాలసీదారుడు బీమా రక్షణ కోల్పోవడంతోపాటు హఠాత్పరిణాల నుండి రక్షణ పొందే అవకాశాన్ని కోల్పోతాడు. అలాగే బీమా కంపెనీ కూడా నష్టపోతుంది. డెత్ క్లెయిమ్‌లను మినహాయిస్తే పాలసీలు నిర్ణీత కాలవ్యవధి వరకూ పూర్తిగా కొనసాగుతాయన్న భావనపై లెవెల్ ప్రీమియం ఆధారపడి ఉంటుంది. పాలసీ మొదలయ్యే సమయంలో ఏర్పడిన ఖర్చులు అధికంగా ఉంటాయి. వీటిని బీమా కంపెనీ రాబట్టుకోవాలంటే పాలసీలు కొనసాగితేనే అది సాధ్యమవుతుంది. సాధారణంగా అనారోగ్యంతో ఉన్న ప్రజలు తమ పాలసీలను కొనసాగించే అవకాశం ఉంది. అదే సమయంలో పూర్తి ఆరోగ్యంతో ఉన్న ప్రజలు పాలసీని ఉపసంహరించడం లేదా కాలంచెల్లినదిగా వదిలివేసే అవకాశం ఉంది. ఇది చెడు ఎంపికకు దారితీస్తుంది. దీనివలన బీమా కంపెనీ పాలసీ ప్రారంభంలో ఊహించే నష్టంకన్నా అధికంగా ఉంటుంది.

పాలసీ కాలంచెల్లడం ఇరు పార్టీలకు నష్టం కలిగిస్తుంది కాబట్టి బీమా కంపెనీలు తిరిగి పూర్తిస్థాయిలో పట్టా అమలుకు దోహదపడేలా చూస్తాయి. ఈ ప్రక్రియను పునరుద్ధరణ అంటారు. కాలం చెల్లిన పాలసీని పునరుద్ధురించుకునే అవకాశాన్ని బీమా కంపెనీలు పాలసీదారులకు అందిస్తాయి. పునరుద్ధరణకు వివిధ కంపెనీలు వివిధ పథకాలు అందిస్తాయి. కాలం చెల్లిన పాలసీలను పాలసీదారులు సులభ పద్ధతుల్లో పునరుద్ధరించుకునేలా చేయడమే వీటన్నింటి ఉద్దేశం. ఇందుకు వాయిదాల పునరుద్ధరణ మరియు రుణ సదుపాయంతో కూడిన పునరుద్ధరణ పథకాల రూపంలో కూడా అవకాశం కల్పిస్తాయి.

సాధారణంగా పాలసీని పునరుద్ధరించాలంటే ఈ కింది చర్యలు అవసరం:



పాలసీ ఒకవేళ ఐదుసంవత్సరాలకు మించి కాలం చెల్లితే దాన్ని పునరుద్ధరించేందుకు కొన్ని బీమా కంపెనీలు అంగీకరించవు. పాలసీని పునరుద్ధరించేందుకు ఆరోగ్యంగా ఉన్నట్లు చూపే ఆధారం కావాలి. అయితే ఇది బీమా మొత్తం మరియు కాలం చెల్లిన వ్యవధిపై ఆధారపడి ఉంటుంది.

**హెచ్3 పునరుద్ధరణ**

పునరుద్ధరణ అంటే ఏమిటో మనం సెక్షన్ ఎఫ్7లో స్థూలంగా చూశాం. పాలసీ ప్రీమియంపై గడువు తీరాక/మరియు కాలం చెల్లిన తరువాత తిరిగి దాన్ని పొడిగించుకోవాలని కోరుతూ బీమా కంపెనీ పాలసీదారుడికి నోటీసు పంపుతుంది.

పాలసీని పునరుద్ధరించేందుకు నోటీసు పంపేటప్పుడు పాలసీదారుడి వల్ల ఎదురైన నష్టంపై బీమా కంపెనీ తాజాగా అంచనా వేస్తుంది. దీని ఆధారంగా వేరే నియమ నిబంధనల క్రింద పాలసీ జారీ చేయడమో లేదా అధిక ప్రీమియం పై పాలసీని అందిస్తామని చెప్పడమో చేస్తుంది. అలాగే మొదటిసారి పాలసీ తీసుకున్నప్పటి నుండి పాలసీదారుడి వివరాల్లో ఏమైనా మార్పులు ఉన్నాయో లేదో కూడా బీమా కంపెనీ పాలసీదారుడిని అడిగి తెలుసుకుంటుంది. అలా తెలుసుకున్న తర్వాత ఆ పాలసీని పునరుద్ధరించేందుకు ఏం చేయాలో ఆ నోటీసులో వివరిస్తుంది.

అప్పుడు ఈ ప్రతిపాదనను ఆమోదించడమో లేదా తిరస్కరించడమో పాలసీదారుడి నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. పాలసీదారుడు ఆ ప్రతిపాదనకు ఒప్పుకుంటే అప్పుడు క్రొత్త పాలసీ మొదలవుతుంది. ఒకవేళ ఆ ప్రతిపాదనను తిరస్కరిస్తే బీమా అక్కడితో రద్దవుతుంది.

**హెచ్4 నామినేషన్ మరియు అసైన్‌మెంట్**

ఉదాహరణ

నితీష్ శర్మ తన బీమా పథకం కింద లభించే లక్షణాలు మరియు ప్రయోజనాల కోసం అన్వేషిస్తున్నాడు. అప్పుడు అతనికి అర్థంకాని కొన్ని ఇతర పదాలు ఎదురయ్యాయి. సాయం కోసం అతను ఏజెంట్ మిస్టర్ కుమార్‌ను సంప్రదించాడు.

ప్రతిపాదన పత్రాన్ని నింపే సమయంలో నామినేషన్‌ను అతను ఎందుకు గట్టిగా కోరాడో తెలుసుకోవాలనుకున్నాడు. అదే సమయంలో 'అసైన్‌మెంట్ అంటే ఏమిటి, దాన్ని ఎలా పూర్తిచేస్తారు?' అని మిస్టర్ కుమార్‌ను అడిగాడు.

**హెచ్4ఏ నామినేషన్**

నామినేషన్ అంటే...పాలసీదారుడు తన మరణం తర్వాత బీమా మొత్తాన్ని తాను ప్రతిపాదిస్తున్న వ్యక్తి లేదా వ్యక్తులకు చెల్లించాలని బీమా కంపెనీని కోరడం. బీమాదారుడు ఒకరిని లేదా ఒకరికంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొనవచ్చు. నామినీలు...బీమాదారుడి తరఫున బీమా సొమ్మును అందుకొని దాన్ని పరిరక్షించే ట్రస్టీగా వ్యవహరించాలి. పాలసీ తీసుకునే

సమయంలో లేదా ఆ తర్వాత కూడా నామినేషన్‌ను చేయవచ్చు. ఒకవేళ  పాలసీలో బీమా పొందిన వ్యక్తి మరియు ప్రతిపాదించిన వ్యక్తి పేరు అయినచో ఆ ప్రతిపాదించిన వ్యక్తి(ప్రపోజర్) నామినేషన్ పై ప్రభావం చూపలేరు.  బీమా చట్టం 1938లోని సెక్షన్ 39 ప్రకారం తమ స్వంత జీవితంపై పాలసీ ఉన్న వ్యక్తి మాత్రమే తన మరణం తర్వాత ఫలానా వ్యక్తి లేదా వ్యక్తులు బీమా సొమ్ము పొందేందుకు అర్హులని నామినేట్ చేయవచ్చు.

గుర్తుంచుకోండి

పరిపూర్ణ అసైన్‌మెంట్ (అబ్సొల్యూట్) అయితే (క్రింద ఉన్న సెక్షన్ హెచ్4బిలో చూడండి) నామినేషన్ అర్హత కోల్పోతుంది. బీమా పాలసీపై రుణానికి బదులుగా బీమా కంపెనీ పేరిట అసైన్‌మెంట్ జరిగితే అప్పుడు నామినేషన్‌కు అర్హత ఉంటుంది.

నామినేషన్‌లోని ముఖ్య లక్షణాలు

పాలసీలో మరో ఎండార్స్ మెంట్ చేయడం ద్వారా నామినేషన్‌ను మార్చవచ్చు. ప్రతిపాదన పత్రంలో సరైన చోటు లేకపోతే ఖాళీ కాగితం చివరన పాలసీదారుడి సంతకంతో కూడిన నామినేషన్ పత్రమును పూర్తి చేసి దానిని పాలసీ పత్రానికి జత చేయవచ్చు. పాలసీ గడువులోగా బీమాదారుడు నామినేషన్‌లో మార్పులు లేదా రద్దు కూడా చేసుకోవచ్చు.

ఉమ్మడి జీవిత పాలసీలో నామినేషన్ అవసరంలేదు. ఈ పాలసీలో ఒక బీమాదారుడు మరణిస్తే బీమా సొమ్ము జీవించి ఉన్న మరో బీమాదారుడికి అందుతుంది. అయితే, ఉమ్మడిగా లేదా వేర్వేరుగా బీమా మొత్తంపై ఉమ్మడి పాలసీదారులు నామినేషన్ చేయవచ్చును. ఒకవేళ ఇద్దరు బీమాదారులు ఒకేసారి మరణిస్తే నామినీకి బీమా మొత్తం అందుతుంది.

పాలసీదారుడి మరణం సంభవిస్తే నామినేషన్ కేవలం నామినీకి ఆ బీమా సొమ్మును అందించడం వరకే పరిమితమవుతుంది. పూర్తి క్లెయిమ్‌ను చేసే హక్కు నామినీకి ఉండదు.

నామినీ మైనర్‌గా ఉన్న సందర్భాల్లో పాలసీదారుడు ఒక అప్పాయింటీని నియమించుకోవాల్సి ఉంటుంది. అప్పుడు పాలసీ పత్రంపై అపాయింటీ సంతకం చేయడం ద్వారా అపాయింటీగా పనిచేసేందుకు సంసిద్ధతను తెలియజేస్తారు. నామినీ మేజర్ అవగానే అపాయింటీ అతని హోదాను కోల్పోతాడు. పాలసీదారుడు ఎప్పుడైనా అప్పాయింటీని మార్చుకోవచ్చు. ఒకవేళ అపాయింటీ లేకుండా నామినీ మైనర్‌గా ఉంటే డెత్ క్లెయిమ్‌ను పాలసీదారుడి వారసులకు అందించాలి.

ఒకరికన్నా ఎక్కువ నామినీలు ఉన్న సందర్భాల్లో డెత్ క్లెయిమ్ వారి మధ్య ఉమ్మడిగా లేదా సర్వైవర్ లేదా సర్వైవర్‌లకు అందుతుంది. ఒక్కో నామినీకి ప్రత్యేక వాటా ఏమీ ఉండదు. నామినేషన్‌ను వరుస నామినీల పేరిట కూడా చేయవచ్చు. ఉదాహరణకు: ‘రేష్మీ గుప్తాకు చెల్లించండి లేకపోతే పల్లవ్ గుప్తాకు లేకపోతే మాధవ్ గుప్తాకు ఇవ్వండి’

పాలసీ ప్రారంభం తర్వాత చేసే నామినేషన్లు అమల్లోకి రావాలంటే బీమా కంపెనీలకు ఆ సమాచారం తెలియజేయాల్సి ఉంటుంది.

బీమాదారుడి మరణం తర్వాత, మరణ క్లెయిమ్‌ను అందుకునేలోపల నామినీ మరణం సంభవిస్తే అప్పుడు బీమా మొత్తంలో కొంత భాగం బీమాదారుడి వారసులకు అందుతుంది.

**ఉదాహరణ**

విషాల్ మెహతా ఓ సీనియర్ హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్. 28 సంవత్సరాలవయసులో అతను ఎండోమెంట్ పాలసీ తీసుకున్నాడు. పాలసీలో తన రెండేళ్ల కొడుకు మోహిత్‌ను నామినీగా పేర్కొన్నాడు. అయితే అప్పాయింటీవివరాలు మాత్రం పొందుపరచలేదు. అపాయింటీ చేత త్వరలో సంతకం చేయించుకుంటానని ఏజెంట్‌కు  విషాల్ హామీ ఇచ్చాడు. అయితే 35 ఏళ్ల వయసులో విషాల్ కారు ప్రమాదంలో మరణించాడు. వీలునామాలో విషాల్ తన తండ్రిని వారసుడిగా పేర్కొన్నాడు.


విషాల్ మరణం తర్వాత అతని భార్య మోహిత్‌కు సహజ సంరక్షురాలిగా మారుతుంది. అయితే మరి ఆమె మోహిత్ సహజ సంరక్షురాలిగా పాలసీ సొమ్మును పొందగలరా?

దీనికి జవాబు సాధ్యం కాదు. మైనర్ల సహజ లేదా నియమింపబడిన సంరక్షకులు పాలసీ సొమ్మును అందుకునేందుకు అర్హులు కాదు. ఒకవేళ విషాల్ తన భార్యను అప్పాయింటీగా నియమించి ఉంటే అప్పుడే ఆమె మోహిత్ తరఫున బీమా సొమ్మును అందుకునేందుకు అర్హత కలిగి ఉండేవారు.

ఈ కేసులో పాలసీ సొమ్మును విషాల్ తండ్రికి బీమా కంపెనీ అందిస్తుంది.

**హెచ్4బీ అసైన్‌మెంట్**

అసైన్‌మెంట్ అంటే...బీమా పాలసీలోని హక్కులు, ప్రయోజనాలు మరో వ్యక్తికి బదిలీ కావడం.



| Assignor | Assignee |
| --- | --- |
| • The person who transfers their title in the insurance policy is known as the **assignor**.<br>• The assignor should be a major and should have complete title in the policy. | • The person or institution to which the policy is transferred is known as the **assignee.** |

పాలసీని బదిలీ చేశాక అసైనీకి పాలసీ యాజమాన్యపు హక్కు సంక్రమిస్తుంది. ఇందుకోసం అసైనీ అసైనర్ అనుమతి తీసుకోవాల్సిన అవసరంలేదు. అసైన్‌మెంట్ ఒకసారి మొదలైతే అసైనర్ దాన్ని రద్దు చేయడం లేదా మార్చడం సాధ్యంకాదు. అయితే ఆ పాలసీని అసనర్ పేరిట అసైనీ తిరిగి కేటాయించవచ్చు.

గుర్తుంచుకోండి

అసైన్‌మెంట్ ప్రారంభంతో పాలసీ హక్కుదారునిగా అసైనీ మారినా అతడు నామినేషన్ చేయలేడు. ఎందుకంటే...అతడు బీమాదారుడు కాదు కాబట్టి.

బీమా పాలసీల అసైన్‌మెంట్‌కు సంబంధించిన చట్టబద్ధ నిబంధనలను బీమా చట్టంలోని సెక్షన్ 38 ఈ క్రింది విధంగా తెలియజేస్తుంది.

- పాలసీపై ఎండార్స్ మెంట్ ద్వారా అసైన్‌మెంట్ చేయవచ్చు లేదా ప్రత్యేక ఒప్పందం ద్వారా పూర్తి చేయవచ్చు. పాలసీపై ఎండార్స్ మెంట్ చేసినప్పుడు స్టాంపు డ్యూటీ అవసరంలేదు. ప్రత్యేక ఒప్పందాలపై స్టాంపు డ్యూటీ చెల్లించాలి.
- పాలసీలపై  అసైన్ మెంట్లను  అసైనార్ లేదా అతని తరఫు ప్రతినిధి తప్పనిసరిగా సంతకం చేయాలి
- ఆ సంతకాన్ని చూసినట్లు సాక్షి సంతకం ఉండవలెను
- పాలసీ అమలుతో అసైన్‌మెంట్ అమల్లోకి వస్తుంది
- అసైన్‌మెంట్ గురించి నోటీసు ద్వారా బీమా కంపెనీకి తెలియజేయాల్సి ఉంటుంది

- అసైన్‌మెంట్ గురించి నోటీసు అందితేనే బీమా కంపెనీ అది కార్యరూపం దాల్చినట్లు పరిగణిస్తుంది
- అసైన్‌మెంట్‌పై ఒకటికన్నా ఎక్కువ నోటీసులు ఉంటే క్లెయిమ్‌ల ప్రాధాన్యతను బీమా కంపెనీకి అందే నోటీసుల క్రమంలో నిర్ణయిస్తారు.

అసైన్‌మెంట్‌లోని రకాలు

అసైన్‌మెంట్‌లు రెండు రకాలు:

| షరతులతో కూడిన అసైన్‌మెంట్: | పరిపూర్ణ అసైన్‌మెంట్: |
|---|---|
| ప్రత్యేక షరతు పూర్తయిన వెంటనే అసైనార్ పాలసీ తిరిగి అందుతుంది. | పాలసీ యజమానిగా అసైనీ మారతాడు. అతడు కోరుకున్న విధంగా మార్చుకోచ్చు |

ఉదాహరణ

షరతులతో కూడిన అసైన్‌మెంట్ వెనక్కి ఎప్పుడు మళ్లుతుందంటే:

- అసైనార్‌కన్నా అసైనీ ముందే మరణిస్తే లేదా
- పాలసీ గడువు తీరే వరకూ అసైనార్ జీవిస్తే.

**హెచ్5.రుణాలు మరియు ముందస్తు మూసివేత**

ఉదాహరణ

మిస్టర్ కుమార్‌తో జరిగిన ఇందాకటి సంభాషణలోనే నితీష్ శర్మ మాట్లాడుతూ బీమా పథకంపై రుణం పొందే అవకాశం ఉన్నట్లు తాను విన్నానని చెబుతాడు. ఇది నిజమా? ఈ ప్రశ్నకు మిస్టర్ కుమార్ ఎలా సమాధానం ఇస్తాడో చూద్దాం.

**హెచ్5ఏ పాలసీపై రుణాలు**

బీమా పథకంపై పాలసీదారుడు రుణాలు పొందే అవకాశం ఉంది. పాలసీలో ఇటువంటి అవకాశాన్ని పొందే విధంగా నియమ నిబంధనలు ఉంటే రుణం పొందడం సాధ్యమవుతుంది. అయితే అన్ని పాలసీలకు రుణాలు లభించవు.

బీమా పాలసీపై రుణాలు పొందేందుకు ఉండాల్సిన లక్షణాలు ఈ క్రింది విధంగా ఉండవచ్చు.

రుణం మొత్తం: పాలసీని సరెండర్ చేస్తే వచ్చే మొత్తంలో కొంత మొత్తాన్ని రుణంగా ఇస్తారు.

ఎండోమెంట్ పాలసీ: పూర్తి జీవిత పాలసీలు, ఎండోమెంట్ పాలసీలు, ఇతర పాలసీలపై పాలసీదారుడు రుణం పొందే అవకాశం ఉంది. ఈ పాలసీలలో సొమ్మును ఆదా చేసే అవకాశం ఉంటుంది. మనీబ్యాక్ పాలసీలపై రుణాలు పొందడం సాధ్యం కాదు. టర్మ్ బీమా పాలసీని సరెండర్ చేసే అవకాశం ఉండదు. కాబట్టి రుణం తీసుకోవడం సాధ్యం కాదు.

రుణం తీసుకునేటప్పుడు పూర్తిగా నియమ నిబంధనలన్నింటినీ బీమా కంపెనీలు తమకు అనుకూలంగా రాసుకుంటాయి. మనం తీసుకున్న బీమా పాలసీ పూర్తిగా కంపెనీకి అనుకూలంగా మార్చాల్సి ఉంటుంది. మనం నిర్ణయించిన నామినీని అనర్హునిగా పరిగణిస్తాయి.

తీసుకున్న రుణాన్ని రుణగ్రస్తుడు ఒకేసారి లేదా పాలసీ కాలవ్యవధిలోగా విడతల వారీగా చెల్లించవచ్చు. అయితే పాలసీని క్లెయిమ్ చేసుకునే వరకూ రుణం చెల్లింపును వాయిదా వేసుకునే అవకాశం కూడా ఉంటుంది.

ప్రీమియమును క్రమం తప్పకుండా చెల్లిస్తే సరెండర్ వాల్యూ పెరుగుతుంది. చెల్లించాల్సిన రుణం మొత్తం కూడా చాలా తక్కువగా ఉంటుంది.

జాగ్రత్తగాసుమా

పాలసీని సరెండర్ చేస్తే వచ్చే మొత్తంలో 75 నుంచి 90 శాతం వరకూ బ్యాంకులు కూడా రుణాలను ఇస్తాయి.

**హెచ్5బీ ముందస్తు మూసివేత**

పాలసీని సరెండర్ చేయడానికి రెండు మార్గాలు ఉన్నాయి:

పాలసీదారుడు సరెండర్ చేయడం

బీమా కంపెనీ సరెండర్ చేయడం (ముందస్తు మూసివేత)

రుణగ్రస్తుడు వడ్డీ, మూలధనాన్ని చెల్లించకపోతే మిగిలిన రుణం, దాని వడ్డీని పాలసీని క్లెయిమ్ చేసిన తర్వాత లభించే మొత్తంలో మినహాయించుకోవచ్చు.

బీమా కంపెనీ పాలసీని రద్దు చేయడం లేదా సరెండర్ చేయడాన్ని ఫోర్‌క్లోజర్(ముందస్తు మూసివేత) అంటారు. పాలసీలు కాలం చెల్లినప్పుడు మాత్రమే బీమా కంపెనీ ఆ పాలసీలను ముందుగా క్లోజ్ చేస్తుంది.

ముందస్తు మూసివేతకు రెండు రకాల కారణాలున్నాయి:

పాలసీ గడువులోగా రుణం తీసుకున్న వ్యక్తి దాన్ని తిరిగి చెల్లించాలని నిర్ణయించుకున్నాక చెల్లించకపోగా, చెల్లించాల్సిన బాకీ రుణం క్లెయిమ్ ఏర్పడే వరకూ మిగిలిపోవడంతోపాటు బాకీ సొమ్ము పాలసీ సరెండర్ విలువకన్నా ఎక్కువగా ఉన్నప్పుడు.

చెల్లింపు (పెయిడప్) పాలసీల్లో సంచిత వడ్డీ పెరిగిన స్థాయిలో సరెండర్ విలువ పెరగదు. సరెండర్ విలువకన్నా అసలు, వడ్డీ అధికం కావచ్చు. ఇలాంటి పరిస్థితిలో ముందస్తు మూసివేత అవసరం కావచ్చు.

రుణం తీసుకున్న వ్యక్తికి ముందస్తు మూసివేత గురించిన నోటీసు జారీ చేసి, రుణంపై వడ్డీ బకాయిలు చెల్లించాల్సిందిగా బీమా కంపెనీ కోరుతుంది. ఒకవేళ రుణగ్రహీత ఆ సొమ్మును చెల్లించలేకపోతే అప్పుడు పాలసీ ముందస్తుగా మూసివేయబడుతుంది. ఒకవేళ సరెండర్ విలువ ఏదైనా ఉంటే పాలసీదారుడికి దానిని చెల్లిస్తారు.

ఫోర్‌క్లోజడ్ పాలసీని తిరిగి పునరుద్ధరించవచ్చా?

సరెండర్ విలువ ద్వారా లభించే మిగతా మొత్తాన్ని పాలసీదారుడు తీసుకోకముందు డిశ్చార్జి రశీదును పొందక ముందు, ఫోర్‌క్లోజ్ పాలసీని పునరుద్ధరించవచ్చు. ఇలా చేయాలంటే పాలసీదారుడు పెండింగ్‌లో ఉన్న రుణ వడ్డీని పూర్తిగా చెల్లించాలి. అలాగే ఆరోగ్యంపై ఒక డిక్లరేషన్ అందించాలి.

ఫోర్‌క్లోజర్‌లో నామినేషన్ పరిస్థితి ఏమిటి?

ఫోర్‌క్లోజర్‌లో నామినేషన్‌ను సీజ్ చేస్తారు. పాలసీ సరెండర్ చేయక ముందే పాలసీదారుడు మరణిస్తే తర్వాత లభించే ప్రయోజనాలను అతని వారసుడికి అందజేస్తారు. ఈ విషయంలో బీమా చేసేటప్పుడు ఉన్న నిబంధనలను పరిగణనలోకి తీసుకుంటారు. ఈ పాఠాన్ని ముగించే ముందు మరోసారి ప్రీమియం గురించి గుర్తుచేసుకుందాం. బీమా పథకంలో ప్రీమియం చెల్లింపులకు అధిక ప్రాధాన్యత ఉంటుందనే విషయాన్ని మీరు ఈ పాఠం ద్వారా తెలుసుకున్నారు.

**ఐ ప్రీమియం చెల్లింపుకు మరియు సరైన బీమాకు గల సంబంధం**

బీమా పాలసీ తీసుకున్న వెంటనే నష్ట భయం బీమా చేసిన వ్యక్తి నుండి బీమా కంపెనీకి మారుతుంది. నష్ట భయాన్ని ఇలా మార్చుకున్నందుకు పాలసీదారుడు బీమా కంపెనీకి ప్రీమియం చెల్లించాలి. పాలసీదారుడు ఎప్పటికీ ప్రీమియం చెల్లించకపోతే పాలసీ ఎన్నటికీ అమలు కాదు. ఎందుకంటే, మనం చాప్టర్ 3లో చూసినట్లుగా కాంట్రాక్టు చట్టబద్ధంగా ఉండాలంటే అందులో ప్రతిఫలం కూడా ఉండాలి. ఒకవేళ పాలసీదారుడు ప్రీమియం చెల్లించకపోతే అందులో ప్రతిఫలం లేదు కాబట్టి కాంట్రాక్టు ఉండదు. అందుకే మనం జీ3ఏలో చూసినట్లుగా మొదటి ప్రీమియం చెల్లింపు రశీదు బీమా కాంట్రాక్టు మొదలైనట్లు ఆధారంగా నిలుస్తుంది.

పాలసీదారుడి ప్రతిపాదనకు ఆమోదం తెలిపి మొదటి ప్రీమియం అందుకోగానే బీమా కంపెనీ పాలసీదారుడి మరణంపై క్లెయిమ్ చెల్లించే చట్టబద్ధ బాధ్యతను కలిగి ఉంటుంది. అయితే ఒకవేళ పాలసీదారుడు తదుపరి ప్రీమియములు చెల్లించకపోతే అప్పుడు

పాలసీ కాలం చెల్లి అందులోని ప్రయోజనాలు అతనికి వర్తించవు. ఆ పాలసీలోని కొంత ప్రీమియం తిరిగి లభిస్తుందని మాత్రమే పాలసీదారుడు ఆశించవచ్చు. సెక్షన్ హెచ్1ఏలో మనం ఈ పరిస్థితిని చూశాం.

సరైన కాంట్రాక్టు అమలులో ఉండాలంటే ప్రీమియం చెల్లింపు ఎంత ముఖ్యమో మనం దీని నుండి అర్థం చేసుకోవచ్చు.

ఉదాహరణ

నితీష్ శర్మకు తన పాలసీపై అనుమానం వచ్చి మిస్టర్ కుమార్‌ను తిరిగి సంప్రదించాడు. ఒకవేళ తాను అనారోగ్యానికి గురై ప్రీమియమును గడువులోగా చెల్లించలేక మరణిస్తే ఏమవుతుందని ప్రశ్నించాడు? ప్రీమియం చెక్కును పోస్టు చేశాక ఇంటికి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఏమవుతుందని అడిగాడు? అప్పుడు తనకు బీమా వర్తిస్తుందా? లేక తన భార్య సుమేధాకు బీమా సొమ్ము అందకుండా పోతుందా? అని ప్రశ్నించాడు.

నితీష్ ప్రశ్నలకు మిస్టర్ కుమార్ తిరిగి ఓపికగా సమాధానాలు చెప్పడం మొదలు పెట్టాడు.

ప్రీమియం చెల్లించకుండా బీమా చేసిన వ్యక్తి మరణిస్తే ఏమవుతుంది?

బీమా కంపెనీ ఇచ్చిన గ్రేస్ పీరియడ్‌లో కూడా ప్రీమియం చెల్లించకున్నా బీమా కంపెనీ మొత్తం క్లెయిమ్ సొమ్మును నామినీకి లేదా చట్టబద్ధ వారసులకు చెల్లించాల్సిన అవసరం ఉంది. అయితే చెల్లించకుండా మిగిలిపోయిన ప్రీమియములను క్లెయిమ్ మొత్తం నుండి మినహాయించుకోవచ్చు.

ప్రీమియం చెల్లింపును ఎలా ఎంచుకోవాలి?

ఏ విధమైన పద్ధతిలోనైనా బీమా కంపెనీకి సొమ్మును చెల్లించవచ్చు. చెక్కు, డిమాండ్ డ్రాఫ్ట్, మనీ ఆర్డర్ ద్వారా ప్రీమియం చెల్లింపులు చేయవచ్చు. బీమా కంపెనీ అకౌంట్‌లో డబ్బు నేరుగా జమ అవుతుందంటే పై విధంగా ప్రీమియం చెల్లింపులు చేయవచ్చు.

బీమా చేసిన వ్యక్తి ఇచ్చిన చెక్కు, డీడీ, మనీ ఆర్డర్ చెల్లింపు దశలో ఉన్నప్పుడు అతను మరణిస్తే?

బీమా చేసిన వ్యక్తి ఇచ్చిన చెక్కు, డీడీ మనీ ఆర్డర్ చెల్లింపు దశలో ఉన్నా వీటన్నింటినీ పాలసీదారుడు ఇచ్చినా బీమా కంపెనీ మాత్రం వీటిని స్వీకరించదు. అప్పుడు బీమా కంపెనీ వీటికి సంబంధించిన నిర్ధారణ పత్రం అడుగుతుంది. డీడీ, మనీ ఆర్డర్‌కు సంబంధించిన ప్రూఫ్‌ను తీసుకుంటుంది. ఇలాంటి కేసుల్లో బీమా కంపెనీ ప్రీమియం చెల్లింపులను ప్రూఫ్‌ల ఆధారంగా తీసుకునే అవకాశాన్ని ఎంచుకుంటుంది. చెక్కులను పోస్టు ద్వారా పంపినప్పుడు అందుకు సంబంధించిన ఆధారాలను బీమా కంపెనీలకు ఇవ్వాల్సి ఉంటుంది.

కీలకాంశాలు

బీమా పాలసీలను ఎలా తీసుకుంటారు

- బీమా కంపెనీలు తమ సేవలకు సంబంధించిన అంశాలను వాణిజ్య ప్రకటనల ద్వారా లేదా ప్రాస్పెక్టస్‌ల రూపంలో ప్రజలకు వెల్లడిస్తాయి. ఇందులో పాలసీలకు సంబంధించిన అంశాలను పొందుపరుస్తారు.
- తమ అవసరాలకు పాలసీలు ఎంత మేరకు ఉపయోగపడతాయనే అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆ తర్వాతే పాలసీలను కొనుగోలు చేస్తారు.
- ఒకరి పేరు మీదగానీ లేదా సంయుక్తంగా ఇద్దరి పేరు మీదగానీ జీవిత బీమా పథకాన్ని తీసుకోవచ్చు

కీలక పత్రాలు

- పాలసీదారుడు ఇచ్చే ప్రతిపాదన పత్రంలో ఉన్న సమాచారం చాలా ముఖ్యమైనది. దీనిని బట్టి అండర్‌రైటర్ అందులో ఉన్న లాభనష్టాలను అంచనా వేస్తారు.
- వయసును నిర్ధారించే పాఠశాల మార్కుల మెమో, పాస్‌పోర్టు, జనన ధ్రువీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు గుర్తింపు కార్డు వంటి మరికొన్ని పత్రాలను గుర్తింపు పత్రాలుగా తీసుకుంటారు.
- బీమా తీసుకున్న వ్యక్తి చేసిన ప్రతిపాదనలను ఆమోదించిన విషయాన్ని బీమా కంపెనీలు తెలియజేస్తాయి. మొదటి ప్రీమియం రశీదు (ఎఫ్‌పీఆర్) ను ఇచ్చి ప్రీమియంను బీమా కంపెనీలు తీసుకుంటాయి.
- పాలసీదారుడు క్రమం తప్పకుండా ప్రీమియంను చెల్లించినప్పుడు బీమా కంపెనీలు రెన్యూవల్ ప్రీమియం రశీదును ఇస్తాయి.
- పాలసీ పత్రం అనేది చాలా కీలకమైనది. బీమా చేసిన వ్యక్తికి బీమా కంపెనీకి మధ్య ఉన్న సంబంధానికి ఇది సాక్ష్యం.
- ఒరిజినల్ పత్రాలు, సవరణలు లేదా మార్పులు చేయడానికి బీమా కంపెనీలు అనుమతిస్తాయి. అయితే ఇరువురికి ఆమోదయోగ్యమైతేనే.

బీమాకు సంబంధించిన కీలక నిబంధనలు

- బీమా కంపెనీకి చెల్లించాల్సిన ప్రీమియం, దానికి సంబంధించిన తేదీలను వెల్లడించడం
- సరైన తేదీల్లో ప్రీమియం చెల్లించకపోతే పాలసీకి కాలంచెల్లుతుంది.

- పెయిడప్( చెల్లింపు) విలువ = (చెల్లించిన ప్రీమియముల సంఖ్య/చెల్లించాల్సిన ప్రీమియముల సంఖ్య)X బీమా మొత్తం + బోనస్.
- పాలసీని బీమా కంపెనీకి సరెండర్ చేస్తే అందుకు సంబంధించిన మొత్తాన్ని బీమా కంపెనీ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది. దీన్ని సరెండర్ వాల్యూ లేదా క్యాష్ వాల్యూ లేదా ఉపసం హరణ విలువ అంటారు.
- కాలం చెల్లిన పాలసీని తిరిగి పునరుద్ధరించుకోవచ్చు. దీనిని పాలసీ పునరుద్ధరణ అంటారు.
- బీమా చేసిన వ్యక్తి మరణిస్తే పాలసీలో పేర్కొన్న విధంగా అతనికి లభించే మొత్తాన్ని సంబంధిత నామినీకి అందజేస్తారు.
- బీమా పాలసీపై ఉండే పూర్తి హక్కులను బీమా కంపెనీ పాలసీదారుడికి కట్టబెడుతుంది.
- రుణాన్ని చెల్లించడంలో అప్పు తీసుకున్న వారు విఫలమైతే అతనికి సంబంధించిన పాలసీని బీమా కంపెనీలు రద్దు చేయవచ్చు. దీన్ని ముందస్తుగా పాలసీని రద్దు చేయడం(ఫోర్‌క్లోజర్) అంటారు.

ప్రీమియం చెల్లింపుకు మరియు సరైన బీమాకు గల సంబంధం

- ప్రీమియం చెల్లింపులు సరిగ్గా లేకపోతే బీమా కంపెనీతో చేసుకున్న ఒప్పందం చెల్లదు. అలాగే బీమా కూడా వర్తించదు.

ప్రశ్న జవాబులు

3.3 వయస్సును నిర్ధారించే పత్రాలను రెండు రకాలుగా విభజించవచ్చు. అవి ప్రామాణిక వయసు ధ్రువీకరణ పత్రాలు మరియు ప్రామాణికం కాని వయసు ధ్రువీకరణ పత్రాలు. కొన్ని పత్రాలను ప్రామాణిక వయస్సు ధ్రువీకరణ పత్రాలుగా ఆమోదిస్తారు. అవి:

- కాలేజీ లేదా స్కూలు రికార్డులు
- పుట్టిన సమయంలో మున్సిపాలిటీలు నమోదు చేసే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు
- పాస్‌పోర్టు
- పర్మనెంట్ అకౌంట్ నెంబర్ (పాన్) కార్డు
- ఉద్యోగానికి సంబంధించిన సర్వీసు రిజిస్టర్
- బాప్టిజానికి సంబంధించిన పత్రం
- పుట్టిన తేదీని కలిగి ఉండి క్రైస్తవ కుటుంబానికి చెందిన వ్యక్తి చేత ధ్రువీకరించబడిన పత్రం

- రక్షణ విభాగం జారీ చేసిన గుర్తింపు కార్డు
- రోమన్ క్యాథలిక్ చర్చిలో జారీ చేసిన పెళ్లి ధ్రువీకరణ పత్రం

వీటితోపాటు మరికొన్ని ప్రామాణికం కాని పత్రాలను కూడా వయస్సు ధ్రువీకరణ పత్రాలుగా గుర్తిస్తారు. అవి:

- స్వీయ అఫిడవిట్ లేదా పెద్దల డిక్లరేషన్
- గ్రామ పంచాయతీ ఇచ్చే ధ్రువీకరణ పత్రం
- పుట్టిన సమయంలో తయారు చేసిన జాతక చక్రం
- రేషన్‌కార్డు

3.4

ఎఫ్‌పీఆర్‌లో ఈ కింది సమాచారం ఉంటుంది.

- బీమా చేసిన వ్యక్తి పేరు, చిరునామా
- పాలసీ నెంబర్
- చెల్లించిన ప్రీమియం మొత్తం
- మొత్తం ప్రీమియం చెల్లించాల్సిన పద్ధతులు
- ప్రీమియం చెల్లించాల్సిన తర్వాతి గడువు
- పాలసీలో బీమా రక్షణ మొదలయ్యే తేదీ
- పాలసీ తుది గడువు
- చివరి ప్రీమియం చెల్లించాల్సిన గడువు తేదీ
- బీమా మొత్తం

**స్వీయ పరీక్ష ప్రశ్నలు**

3. నామినీ మైనర్ అయినప్పుడు అప్పాయింటీని నియమించకపోతే ఏమవుతుంది?

4. ‘ఫ్రీ లుక్- ఇన్ పీరియడ్’ లేదా ‘కూలింగ్- ఆఫ్ పీరియడ్’ అంటే ఏమిటి?

5. పాలసీకి కాలం చెల్లితే ఏమవుతుంది?

**ఈ ప్రశ్నలకు జవాబులు తర్వాతి పేజీలో లభిస్తాయి**

3. ఒకవేళ నామినీ మైనర్ అయితే బీమా చేసిన వ్యక్తి అప్పాయింటీని నియమించాల్సిన అవసరం ఉంది. ఒకవేళ ఎవరినీ నియమించకుండా బీమా చేసిన వ్యక్తి మరణిస్తే మరణం తర్వాత లభించే ప్రయోజనాలు అతని యొక్క చట్టబద్ధమైన వారసునికి చెల్లిస్తారు. మైనర్‌కు సంబంధించిన సహజ సంరక్షకులు లేదా అప్పాయింటీకి చెల్లించబడదు.

4. ఎఫ్‌పిఆర్‌తో బీమా కంపెనీ ఒప్పందం మొదలవుతుంది. ఐఆర్‌డీఏ నిబంధనల ప్రకారం పాలసీ చేసిన 15 రోజుల్లోగా బీమా కంపెనీతో ఒప్పందాన్ని ఉపసంహరించుకోవచ్చు. దీనిని ‘ఫ్రీ లుక్`ఇన్ పీరియడ్’ లేదా ‘కూలింగ్`ఆఫ్ పీరియడ్’ అంటారు. ఒకవేళ పాలసీదారుడు ఒప్పందాన్ని ఉపసంహరించుకుంటే బీమాదారుడు చెల్లించిన ప్రీమియాన్ని తిరిగి అందజేయాలి. అయితే వైద్య పరీక్షలు, స్టాంపులు వంటి ఖర్చులను అందులోంచి బీమా కంపెనీ మినహాయించుకుంటుంది.

5. ఒకసారి పాలసీకి కాలం చెల్లితే చెల్లించిన ప్రీమియంపై బీమాదారుడికి హక్కు ఉండదు. అలాగే ఎలాంటి క్లెయిమ్‌ను చేసుకోరాదు. అయితే ఒప్పందం మాత్రం రద్దు కాదు. సులభమైన పద్ధతుల ద్వారా పాలసీని తిరిగి పునరుద్ధరించుకునే అవకాశాన్ని బీమా కంపెనీలు కలగజేస్తాయి. ప్రీమియమునకు  సంబంధించి బకాయిలతోపాటు ఆరోగ్యానికి సంబంధించిన డిక్లరేషన్ పత్రాన్ని జత చేసి ఇవ్వాలి.